12 పేజీలు 75 పైసలు 9-7-1982

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 53 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 27

రామా స్టీల్ ట్రేడర్స్
[హోల్ సేల్ ఇనుప వ్యాపారులు]
సిమ్లా హోటల్ వద్ద-నెల్లూరు-3
ఫోన్: 5717, 5108, రెసి: 4214

మావద్ద కార్ స్టీల్ రౌండ్లు, యాంగ్లర్లు, పట్టాలు మరియు అన్ని రకముల ఇనుప సామానులు హోల్ సేల్‌గా సరసమైన ధరలకు లభించును. వెంటనే సంప్రదించండి

రంజాన్ పండుగ సందర్భంగా రంగు రంగుల సరికొత్త డిజైన్లు

అదరైజ్డు డీలర్

విమల్ శిల్క్ హౌస్
కాపువీధి - నెల్లూరు-1
ఫోన్ : 5420

దాస్ ఉద్వాసనకు భవనం ప్రయత్నం?

శ్రీ బి. దాస్‌కు పి.సి.సి. (ఐ) అధ్యక్ష పదవినుంచి ఉద్వాసన జరుగుతుందా? ఇటీవల ఢిల్లీనుంచి వస్తున్నవార్తల నుబట్టి ఇటువంటి అనుమానం కలుగుతున్నది. అంతేకాక ముఖ్యమంత్రి శ్రీ భవనం

హైదరాబాదు లేఖ

వెంకట్రామ్‌కూడా దాస్‌పట్ల విముఖంగా వున్నారు. దాస్ తనను సమర్థించడం లేదన్న అనుమానం వెంకట్రామ్‌కు ఏర్పడింది. దాస్ తనను అపఖ్యాతిపాలు చేయడానికి తనగుట్టు రట్టుచేస్తున్నారని వెంకట్రామ్ ఇటీవల పలువురితో అంటున్నారు.

ఉప ముఖ్యమంత్రి సి. జగన్నాధరావు, అమరనాధరెడ్డి కోన ప్రభాకరరావువంటి పి. వి. అనుయాయులు అదినుంచీ దాస్ వ్యతిరేక ఉద్యమం సాగిస్తూనేవున్నారు. వారు దాస్‌కు వ్యతిరేకంగా ఎన్నటికే పెక్కు పిర్యాదులు అటు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి, ఇటు పి. వి నరసింహారావుకు అందజేశారు. డా॥ అభిరువారంలో నరసింహారావు రాజధాని వచ్చినప్పుడు ఈ సమస్యపై పెద్దపంచాయతీ జరిగింది జగన్నాధరావ ప్రభృతులు ముఖ్యమంత్రి వెంకట్రామ్‌పైనేకాక, దాస్‌పైకూడ ఆరోపణాపత్రం చదివారు. పరిశీలక విషయంలో వెంకట్రామ్‌ను, దాస్‌నుకూడా ఈ వర్గం ఒకేగాటన కడుతున్నది వారితో ఎన్నికలు వదిపట్టాలనున్నది వీరి వాదం.

దాస్‌పై బాగా వ్యతిరేకతవున్న ఈ వర్గాన్ని మంచి చేసుకోవడానికి, తనను రక్షించుకోడానికి శ్రీ వెంకట్రామ్ ఇప్పుడు దాస్‌ను పణంగా పెట్టనున్నాడన్న అనుమానాలు ఏర్పడినాయి దాస్‌కుకూడ ఈ విషయం తెలుసు. ఆయన నిమ్మకునీరెత్తినట్లు తెలివైనవాడుకాదా. ఆయన ఈ విషయం ఇదివరకే పసిగట్టాడు అందుకే పి. వి. నరసింహారావును స్వయంగా కలుసుకొని తన పరిస్థితిని వివరించాడు నరసింహారావుతో దశాబ్దానికిపైగా తనకు గల అనుబంధాన్ని ఆయన వివరించారు. అమరనాధరెడ్డిని, దాస్‌ను కలిసి పని చేయవలసిందని నరసింహారావు సలహా యిచ్చారు. అంతకన్నా ఆయన యింకేమి చెబుతారు? అయితే ఇద్దరూ కలిసి పని చేయటం అంటే మాటలా? ఇద్దరికీ అసలు మాటలేలేవు.

ఐతే దాస్ పదవిపట్టుదూ కాకుండా తన పని తాను చేసుకుపోతున్నాడు 9 మంది సభ్యుల ఉన్నతస్థాయి కమిటీ నియామకం జరిగినప్పటినుంచి. రాష్ట్రంలో జరుగుతున్న వ్యవహారాలను కాంగ్రెసు (ఐ) అధిష్ఠానవర్గానికి ఎప్పటికప్పుడు తీరుగా వ్రాసి పంపుతున్నాడు. కమిటీ ఎన్ని సమావేశాలు జరిపింది, ఎవరెవరు సమావేశాలకు వచ్చింది, ఎంతసేపు గడిపింది తెలిపే వివరాలను ఆయన అధిష్ఠానవర్గానికి నివేదిస్తున్నాడు ముఖ్యమంత్రి భవనం వెంకట్రామ్ మొదట అనేక సమావేశాలకు రాలేదన్న విషయం ఈ నివేదికలో అధిష్ఠానవర్గాన్ని ఆకర్షించిందన్నది స్పష్టం. అందువల్లనే, ఇటీవల ఏఐసిసి(ఐ) ప్రధానకార్యదర్శి కరుణయ్యమూపనార్ హైదరాబాదు వచ్చినపుడు, ముఖ్యమంత్రి వెంకట్రామ్ గైరుహాజరు కావడంపై వంజాయిషీ అడిగాడు. అప్పటికి వెంకట్రామ్ ఏదో సాకులుచెప్పినా, ఆయనకు మనసులో దాస్‌పై అక్కసుకలిగింది. అందువల్ల దాస్‌పై అమరనాధరెడ్డివర్గం చేపుతున్న అగ్నికి ఆయన ఆజ్యంపోసినా ఆశ్చర్యం లేదు. తెరవెనుక ఇంతకథవున్నందునే పార్టీ పునర్నిర్మాణంగురించి ఢిల్లీనుంచి వస్తున్న వార్తలు ఆసక్తి కారణమవుతున్నాయి.

ఢిల్లీనుంచి వస్తున్న వార్తలలో అత్యంత ఆశ్చర్యం కలిగించేవార్త ఏమి

ఎన్. టి. ఆర్.తో ముఖ్యమంత్రి చేతులు కలుపుతున్నాడా?

టంటే, తెలుగుదేశం నాయకుడు ఎన్.టి. ఆర్. తో వెంకట్రామ్ చేతులు కలిపినదన్నది. ఇటువంటి అనుమానాన్ని కేంద్ర నాయకులు వ్యక్తంచేయడం మరింత ఆశ్చర్యం కలిగిస్తున్నది. ఏటువంటి ఆధారం లేకుండానే కేంద్ర నాయకులు

ముఖ్యమంత్రిని ఈ విధంగా అనుమానిస్తారా?

వెంకట్రామ్‌కు ఎన్. టి. ఆర్. రాల్య మిత్రుడు. వెంకట్రామ్ ముఖ్యమంత్రిగా పదవీస్వీకారంచేస్తే, ఎన్. టి ఆర్. పని

—కొరవ 12 వ పేజీలో

రండి త్వరపడండి! సభ్యులుగా చేరండి!!

విజయ్ ఎంటర్‌ప్రైజస్-నెల్లూరు-3
వెస్టర్న్ టి. వి లేక ఫ్రిజ్ స్కీము

సభ్యుల సంఖ్య:	75 నుండి 100 వరకు
కాలపరిమితి:	30 నెలలు
నెలసరి వాయిదా మొత్తం:	రు. 185/-లు
చెల్లించవలసిన కాలము:	ప్రతినెల 5వ తేదీలోగా
లక్కీ డ్రాలు:	15
డ్రా తేదీలు:	ప్రతి రెండు నెలలకు ఒకసారి 10 వ తేదీన
వస్తువుపొందు విధము:	నగదు భాగము చెల్లించి సరియైన పూచీతోటి తీసుకొనవచ్చును.

వినయ్ ఎలక్ట్రానిక్స్ షో రూమ్ నందు డ్రా జరుపబడును.

(మావద్ద హైపాతికేషన్ పద్ధతిలో టెలివిజనులు ఇవ్వబడును)
సాంకేతిక నిపుణులచే సర్వీసు మా ప్రత్యేకత.

వినయ్ ఎలక్ట్రానిక్స్
ఆర్. టి. సి. బస్టాండువద్ద - నెల్లూరు-524 003

EXPERT REPAIRS FOR

BHARAT TV

CONTACT: PHONE: 3935

Digital Data Corporation
Police Office Road, Dargamitta,
NELLORE - 524 003

హృద్రోగుల చికిత్సా శిబిరం

తే 18—7—82 ది ఆదివారం ఉదయం, 9 గంటలకు నెల్లూరు, వి. ఆర్. కాలేజి ఆవరణములో గుండె జబ్బువారిని పరీక్షించి, ఆపరేషన్లకు అనువైన రోగులను నిర్ణయించి పై రోగులను 25—7—82 ఆదివారం ఉదయం 9 గం॥ నుండి నెల్లూరు వి. ఆర్. కాలేజి ఆవరణంలో జరుగు హృద్రోగుల చికిత్సా శిబిరమున ప్రముఖ హృద్రోగ వైద్య నిపుణులు (Heart Specialists) డా॥ కె. శంకరన్, డా॥ సాల్మన్ విక్టర్, మద్రాసు) గారలు పరీక్షించి, తగు సలహాల నొసగి. శస్త్ర చికిత్స నిర్ణీతమైన కేసులను అతి స్వల్ప ఖర్చుతో మద్రాసులో శస్త్ర చికిత్సలు చేయుదురు. ఈ అవకాశమును వినియోగించుకొన విజ్ఞప్తి.

లయన్స్ క్లబ్ - నెల్లూరు
ఇండియన్ మెడికల్ అసోసియేషన్
నెల్లూరు బ్రాంచి

18-7-82 వైద్య పరీక్షకు వచ్చువారు తమ వెంట తమ వద్దనున్న E C G, ఎక్సురేలు, మలమూత్ర, రక్త పరీక్ష కాగితములు తీసుకొని రాగోరడమైనది.



Grams: "SCIENCETEC" Phone: 47 KOTA

NBKR INSTITUTE OF SCIENCE & TECHNOLOGY

VIDYANAGAR - 524 413, Nellore Dt. [A.P.]

Admission to

B. Tech.

Courses: 1982-83

Applications are invited for admission into I Year of the 4-Year B.Tech. Degree Course in the following branches:

1. CIVIL ENGINEERING
2. MECHANICAL ENGINEERING
3. ELECTRICAL & ELECTRONICS ENGINEERING
4. ELECTRONICS & COMMUNICATION ENGINEERING

Prescribed Application forms together with Prospectus can be obtained from the Principal of the Institute on payment of Rs. 20/- by cash or by sending Demand Draft Drawn on State Bank of India, Vidyanagar (Vakadu) or Indian Postal Order payable at Vidyanagar Post Office in favour of "NBKR INSTITUTE OF SCIENCE & TECHNOLOGY, Vidyanagar" together with a self-addressed envelope (25 Cms. x 10 Cms) with postage of Rs. 1-30.

Candidates who have passed the 2-Year Intermediate Examination conducted by the Board of Intermediate Education, Andhra Pradesh, with Mathematics, Physics & Chemistry as optional subjects or any other examination recognized as equivalent thereto are eligible to apply.

Last date for the receipt of filled in application is 14th July, 1982.

The Institute is affiliated to Sri Venkateswara University, Tirupati. Hostel facilities are available on the Campus.

Vidyanagar
3-7-82 PRINCIPAL

ఒక్కనిమిషం ఆలోచించండి

మీకుమారుడు 10వ. తరగతి పాసయినా, ఫ్యాసయినా, కాలేజిలోచేరి 5 సంవత్సరములు డిగ్రీపూర్తిచేసినా ఉద్యోగావకాశము గ్యారంటిలేదు. 2 సంవత్సరములలో వచ్చి, తప్పక ఉద్యోగమువచ్చే టెక్నికల్‌కోర్సులు మావద్దవున్నవి. వెంటనే వచ్చి సంప్రదించండి.

శ్రీ సర్వోదయ ఐ.టి.ఐ., బొరశాను - నెల్లూరు-524001
శ్రీ సర్వోదయ ఐ.టి.ఐ., R.T.C. బస్టాండు ఎదురు-ప్రొద్దుటూరు
శ్రీ సర్వోదయ ఐ.టి.ఐ., 'B' Camp ప్రక్కన - కర్నూలు
శ్రీ సర్వోదయ ఐ.టి.ఐ., C-1 ఇండస్ట్రియల్ ఎస్టేటు - అనంతపురం

న్యాయంకాదా?

పంచాయతీ సమితి అధ్యక్షులు, జి. ప. చేర్మెన్లు ఎక్కువ అధికారాలు కలిగడం న్యాయంకాదా? అధికార్ల ఆధిపత్యంక్రింద పడవడానికే అయితే పంచాయతీరాజ్య వ్యవస్థలెందుకు?

ఈ వివాదం ఏవిధంగా పరిణమిస్తుందో, ఏమవుతుందోకాని, ఎడతెగకుండావుంది. మంత్రులు, కానవర్యులు ఒకవైపు; పంచాయతీరాజ్య సంస్థల అధిపతులు మరోవైపు రెండు విన్నకూటాలుగా చీలిపోయారు. సమితి అధ్యక్షులను, జి. వ. చేర్మెన్లను తమ అదుపు ఆజ్ఞల్లో పెట్టుకోవాలని ప్రభుత్వాధిపతులు; తమకు ఎక్కువ అధికారాలు సమకూర్చాలని సమితి అధ్యక్షులు, జి. వ. చేర్మెన్లు పట్టుపడుతున్నారు. ఎన్ని సమావేశాలుజరిగినా, ఎన్నిపాట్లు సంప్రతింపులు జరిగినా ఈ సమస్య పరిష్కారం కాలేదు.

పంచాయతీరాజ్య సంస్థల ముద్దేశ్యం ఏమిటి, వాటి ప్రగతిపథం ఏమిటి అనే దృష్టితో సమస్యా పరిశీలన జరగడంలేదు. ఎవరు అధికులు అనే కోణంనుండే వాదోపవాదాలు కాని సమాలోచనలు కాని సాగుతున్నాయి. అంతేకాదు, అధికారవర్గంలోని స్థానికవర్గరాజకీయాల ప్రభావం ఈ వివాదంమీద పూర్తిగా వుంది.

అభివృద్ధి కార్యక్రమాల మంచారు పర్యవేక్షణ, పూర్తిగా అధికారుల చేతిలో వున్నాయి. పంచాయతీరాజ్య సంస్థలకు మిగిలింది మాత్రం ఆధిపత్యం అధికార్లపై. ఇటు సమితిలో వి. డి. ఓ. లు, అటు జి. వ. లో జిల్లా అభివృద్ధి అధికార్లు, కలెక్టర్లు; రెంటిలోనూ ద్వంద్వపరిపాలన.

జనవాణి

పాలన. సమితిఅధ్యక్షత,జి.ప.చేర్మెన్ పదవి అలంకారప్రాయాలై పోయాయి. అంతమాత్రానికి ఈ పదవులెందుకు? ఎన్నికలెందుకు? ఈ హంగామా ఎందుకు? అర్థంలేని విషయం.

సమితి ఎన్నికల్లో, దాదాపు అన్ని సమితుల్లో, ప్రజలు అయా కానవర్యులమీద పూర్తిగా అవిశ్వాసం ప్రకటించారు; కానవర్యులు నియమించుకున్న అభ్యర్థుల్ని ఓడించారు. అటువంటప్పుడు సమితులమీద ప్రజలవిశ్వాసాన్ని కోల్పోయిన కానవర్యుల ప్రమేయాన్ని రుద్దడం అన్యాయం. అన్నిచోట్ల వి. వ. చేర్మెన్‌కూడా ప్రజలచే ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన సమితి ప్రతినిధులచే ఎన్నుకోబడినవారు. స్థిరాపంపులకు అధ్యక్షతవహించే అర్హతకూడా అతనికి లేకపోవడం ఘోరంకాదా? పంచాయతీరాజ్ సంస్థాధిపతులు దిన్ను మొన్న ఎన్నికైనవారు; వారిమీద అధికారాంతంలో వున్నవారు ఆధిపత్యం వహించవలసిరావడం అప్రజాస్వామికమే అవుతుంది.

అధికార దుర్వినియోగం జరగకుండా, నిధులు గబుకాయస్వాహాకాకుండా తగిన అవకాశముండి తీరవలసిందే; లేకుంటే ముఠాతత్వాలతో, వ్యక్తిగత ద్వేషాలతో ఎంతటి అవ్యాయాలైనా జరిగేప్రమాదం వుంటుంది. కాని అభివృద్ధి కార్యక్రమాలమీద, ఆయాసంస్థలమీద అధికారం సమితి అధ్యక్షులకు, జి. ప. చేర్మన్లకు వుండాలి. లేకుంటే ఆసంస్థలు, ఆపదవులు నిరర్థకం. ఈ దృష్టినుండిమాని నప్పుడు పంచాయతీరాజ్య సంస్థాధిపతులు ఎక్కువ అధికారాలు కావాలని కోరడం న్యాయంకాదా అనిపిస్తుంది. ఈ సమస్యను రాజకీయాలకు అందునా ముఠారాజకీయాలకు ముడిపెట్టకుండా రాగద్వేషరహితంగా పరిశీలించగలిగితే న్యాయమైన నిర్ణయానికే రాగలరని మా దృఢవిశ్వాసం.

★ ★

బెంచీలు లేవు!

నెల్లూరు దర్గామిట్టలోని పెద్ద వెంకురామారెడ్డి జి. ప. హైస్కూలుకు మంచి భవనాలున్నాయి; హెడ్మాస్టరు, టీచర్లు వున్నారు; కావల్సినంత ఆటస్థలం వుంది. అన్నీ వున్నాయికానీ, బెంచీలు లేవు. విద్యార్థులు నేలమీద కూర్చోవాలి.

ప్రభుత్వంమీద ఆధారపడితే జరగదు కానీ, వెంకురామారెడ్డిగారే ఫర్నిచర్‌కు కూడా విరాళమిచ్చి పుణ్యంకట్టుకోవొచ్చుకదా?

నెల్లూరు —టి. నారసింహారెడ్డి

టోకనైనా ఇవ్వండి!

ఎలక్ట్రిసిటీ రెవిన్యూ ఆఫీసులో రసీదులు వెంటనే ఇవ్వడంలేదు. ఉదయం బిల్లువెళ్లిస్తే సాయంకాలం రసీదు యిస్తున్నారు, వెంటనే రసీదుయివ్వడం ఇబ్బంది అయితే కావచ్చు; కానీ కనీసం దబ్బుకట్టినందుకు గుర్తుగా ఒక టోకన్ అయినా యిస్తే, సాయంకాలం దాన్నిచూపి రసీదు తీసుకోవచ్చు. ఆ వలు ఆఫీసు సిబ్బంది సరిగ్గా సమాధానంచెప్తేకదా వినియోగదార్లకు?

ముదివర్తిపాళెం —వి. వేషారెడ్డి

మీ వీధిలోనే...!

"జనవాణి" కార్యాలయం వున్న తిప్పరాజువారివీధి కూడలిలో మొన్న 18 వేది మోకాలిలోతున ముగికినీరు పారింది. ఆవీధిలో ఒక కానవనబ్యుడు, ఒక కానవమందిలి పబ్బుడు, ఒక వార పత్రిక-ఇన్నివున్నా డ్రెయినేజీకాల్వ దేనికరుగా పారిందంటే ఏమనుకోవాలి? ఇట్లావుంది మనపాలిటి మునిసిపాలిటీ?

నెల్లూరు —ఆర్. వి. రావు

అబ్బా... గబ్బు!

వి. ఆర్. కాలేజి హాస్టల్ ఎదుట, వర్షి ఆవరణలో ఒక కోనేరుంది. దానిప్రక్కనే వున్న ఐస్ ఫ్యాక్టరీవారు రొయ్యలచెత్త వగైరా అందులోవేసేట్టున్నారు. అబ్బా.. అది గబ్బుకాదు! ఆ దారిలో వెళ్ళాలంటే ముక్కులు గట్టిగా మూసుకోవల్సిందే! ప్రక్కనే వీపులరిచో! ఇక వెప్పాల్లా ఆ సువాసన!

ఆ కోనేరు ఎందుకో ఆర్భాటం. అందులో ఎప్పుడూ నీళ్ళుండవు. మలమూత్ర విసర్జనాదులకుతప్ప మరెందుకూ పనికిరాదు. పరమ అవసరంగావున్న ఆ కోనేరు బాగుచేయవైనా చేయాలి; లేక శాశ్వతంగా మూసివేయడమైనా జరగాలి.

నెలూరు —వి. శివప్రసాద్

మేము - మీరు

నేరం నాయకులదికాదు

రాపూరు కాపం తీరకపోవడానికి (జూ. 4) నాయకుల అశ్రద్ధ కారణమనడం సరికాదు. అవాదినుండీ మా తాలూకా వెనుకబడినది కావచ్చుకాని ఈవాదుమాత్రం ఎవరికీ తీసిపోనిది. విద్యుత్ విషయంలో రాపూరికి జిల్లాలో ద్వితీయస్థానం లభించింది. మంచినీళ్ళకు సంబంధించి సమితిలో ఇప్పటికి 137 బోరింగులు వేశారు. మంచినీళ్ళకోసం మైళ్ళదూరం పోవలసిన స్థితిలో మేము లేము. దారులు, రోడ్లు అధ్వాన్నంగా వున్నాయంటే దానికి కాంట్రాక్టర్ల అలక్ష్యమేకాని, నాయకుల లోపంకాదు. పాఠశాలల భవన నిర్మాణానికి ప్రత్యేక కృషి జరుగుతూంది. అర్ టి. పి. డిపో అర్ధంతరంగా వెంకటగిరికి తరలించారన్న ఆరోపణ అబద్ధం. విధుల కొరతవల్ల అప్పటి ఆర్. టి. పి. అధికారుడు దానిని వేపట్టలేదు; అంతే. ఈ విషయంలో ఎమ్మెల్యే ప్రయత్నలోపంలేదు అయిన చేయగల్గింది లేకాదు.

మలిరెడ్డి జయరామిరెడ్డి

గుండమోలు

రైతుకేనా నిషేధం?

అడవినుండి బండెడు వంటచెరకుకొట్టి తెచ్చుకొనే రైతు నేరస్థుడట; వర్షాల్లులేకుండా లారీలకులారీలు దాటించేవ్యాపారులు న్యాయస్థులట! అడవిలో చెట్లునరకడం నిషేధించడం మంచిదే! అయితే ఆ నిషేధం ఒక్క రైతుకేనా?

గుండమోలు —ఎం. వి. కృష్ణారెడ్డి

బస్ ట్రిజరీ కావాలి!

కొత్తగా తాలూకాగా ఏర్పడిన పొదలకూరులో సబ్‌ట్రెజరీ లేనందువల్ల ప్రజలు అసౌకర్యానికి, అవస్థలకు గురియవుతున్నారు. ఈకొత్తతాలూకాలో రావూరు, అత్మకూరు తాలూకాలకుచెందిన గ్రామాలు కూడా కొన్నివున్నాయి. పొదలకూరులో సబ్‌ట్రెజరీ లేనందువల్ల కలుగుతాయి. వీరు పూరు పిర్కా గ్రామాధికార్లు పొదలకూరు తాలూకాఫీసులో బిల్లులు పాసుచేయించుకొని, ఆత్మకూరు ఖజానాకు ఎత్తుకొనిపోవాలి. అట్లనే పొదలకూరు సమితి ప్రాంతపు టీచర్లు రావూరు ట్రిజరీకి పోవాలి. వీరందరివిద్యావ్యవహారాలు వేరే. పొదలకూరుకువచ్చి చెక్కులు తీసుకొని రావూరుకు పోవాలి. ఎంతమందికి ఎంత అసౌకర్యమో, ఎంత ఇబ్బందో గమనించండి! వెంటనే పొదలకూరులో సబ్‌ట్రెజరీపెట్టి ఈ అసౌకర్యాన్ని తొలగించవలసిందిగా కోరుతున్నాను.

—ఎం. శ్రీనివాసరావు

నాగులవెల్లటూరు

బస్ కావాలి

నెల్లూరు టవున్‌కు వాయవ్యమైళ్ళ దూరాన వున్న వాకాటిపాడుకు బస్ సౌకర్యంలేదు. శ్రీశా, వృద్ధులు, పిల్లలు ఒకమైలావడివి మిత్తుకూరు రోడ్డుమీదకు వచ్చేనే బస్! కాలేజీలు, హైస్కూళ్ళకు పోయే విద్యార్థినీవిద్యార్థులు అనేకమంది వున్నారు. పగలు ఒకరూం, పీకుబిడి

—కాపు 10 పేజీలో

వై. సి. రంగారెడ్డి గెలుపు అనూహ్యంకాదుగానీ

మొదటిలెక్కింపులో విజయమే ఆశ్చర్యం!

పూర్వ రాయలసీమ పట్టభద్రుల స్థానంలో బి జె పి అభ్యర్థి శ్రీ వై. సి. రంగారెడ్డి గెలుపు మాకు అనూహ్యమేమీ కాదు. కాని మొదటి లెక్కింపులో 3350 ఓట్ల మెజారిటీతో రంగారెడ్డి గెలవడం మాత్రం తెలుసు. యామయంలోముందే ఆశ్చర్యమని చెప్పకతప్పదు. అంతఆశ్చర్యంఎందుకంటే గతంలో నాలుగుపార్లు ఈస్థానానికి ఆనం వంజీవరెడ్డి నాల్గవ లెక్కింపులోకాని గెలవలేకపోయారు. అటువంటిది ఈసారి మొదటి లెక్కింపులోనే మూడువేల పిల్లర మెజారిటీ విజయం పొందటం తల దిమ్మ ఎక్కించే ఆశ్చర్యంకాక మరేమవుతుంది చెప్పండి?

ఫలితాన్ని గూర్చిన పరిశీలనకుముందు వివిధ అభ్యర్థులకు వచ్చిన ఓట్ల వివరాలు

నెల్లూరు జిల్లాలో 51 పోలింగ్ కేంద్రాలుంటే, రామమూర్తి స్వల్పంగానైనా మెజారిటీ తెచ్చుకోగలిగిన కేంద్రాలు పద్నాలుగేపద్నాలుగు! ఉదయగిరి, వరికుంటపాడు, కలిగిరి, జలదంకి, ఆత్మకూరు, పొదలకూరు, కలువాయి, చేజర్ల, రాపూరు, రామారు, వెంకటగిరి, ఓజిలి, వాకాడు, విద్యానగర్- ఇవే ఆపద్నాలుగు

పట్టభద్రుల స్థానం : 1952 నుంచి 82 దాకా

సంవత్సరం	మొత్తం ఓటర్లు	పోలైన ఓట్లు	గెల్చిన అభ్యర్థి	అతనికి వచ్చిన ఓట్లు
1958	—	—	డాక్టర్ ఎం. వి. కృష్ణారెడ్డి	(రెండవ లెక్కింపు)
1964	3567	2770	వై. సి. రంగారెడ్డి	791 (ఐదవ లెక్కింపు)
1970	9749	6940	వై. సి. రంగారెడ్డి	3186 (మూడవ లెక్కింపు)
1976	12498	9015	ఆనం వంజీవరెడ్డి	4376 (నాల్గవ లెక్కింపు)
1982	20756	13084	వై. సి. రంగారెడ్డి)	7681 (మొదటి లెక్కింపు)

(1958 ఓట్ల వివరాలు లభ్యంకాలేదు)

ఎన్నికజరిగితే, అంతకుముందు ఈ రంగారెడ్డిగారేరెండుపార్లగెలిస్తే, ఒకపారీమొదటి లెక్కింపులో గెలవలేదు. రంగారెడ్డిగారు మొదటిసారి ఐదవ లెక్కింపులో, రెండవ పారి మూడవ లెక్కింపులోకాని గెలవలేక పోయారు. 1958లో మొట్టమొదట ఎన్నికైన డాక్టర్ ఎం. వి. కృష్ణారెడ్డి రెండవ లెక్కింపులో నెగ్గితే, 1976లో

ఎ. సుందరరామయ్య	65
యు. వెంకటేశ్వర్లు	97
డి. సుబ్రహ్మణ్యంనాయుడు	67
కె. సి. నాయుడు	48
ఎశా. పురుషోత్తమరెడ్డి	201
బి. మల్లికార్జునం	14
వై. సి. రంగారెడ్డి	/681
జి. రామమూర్తి	4331

కేంద్రాలు. తక్కిన 37 కేంద్రాలలో రంగారెడ్డిది మెజారిటీ

నెల్లూరుజిల్లాలో రంగారెడ్డికి 4055 రామమూర్తికి 2468; చిత్తూరుజిల్లాలో రంగారెడ్డికి 3796, రామమూర్తికి 3458 ఓట్లు వచ్చాయి.

నెల్లూరు టవున్‌లో ఎనిమిది బూత్‌లుంటే, అన్నిటిలో రంగారెడ్డిదే మెజారిటీ. 1722 ఓట్లు రంగారెడ్డికి వస్తే, 753 మాత్రం రామమూర్తికి వచ్చాయి రంగారెడ్డి మెజారిటి 969. పద్నాలుగు తాలూకా కేంద్రాలు తీసుకుంటే: ఉదయగిరి, ఆత్మకూరు, పొదలకూరు, రాపూరు, వెంకటగిరి, వాకాడులలోమాత్రం రామమూర్తికి కొద్దిగా పాటి మెజారిటీ లభించింది. గూడూరులో పెరమైన విపలత- రంగారెడ్డికి 367 వస్తే, రామమూర్తికి 124. గూడూరు రంగారెడ్డి స్వస్థానం.

చిత్తూరుజిల్లాలో నలభైఐదు పోలింగు బూత్‌లంటే, ఒక్కదానిలోకూడా రామమూర్తికి మెజారిటీ రాలేదు తిరుపతి, చిత్తూరు, కాళహస్తిలలో వరుసగా రంగా



వై. సి. రంగారెడ్డి

రెడ్డికి 1003, 592, 274 ఓట్లువస్తే; రామమూర్తి 568, 397, 145


—తరువా 12 వ పేజీలో

యు. టి. ఎఫ్. తన స్థానాన్ని నిల్పుకొంది!

గాపవమండలి ఉపాధ్యాయ నియోజక వర్గంనుంచి శ్రీ డి. రామిరెడ్డి గెల్చారు; రామిరెడ్డి ఐక్యోపాధ్యాయ ఫెడరేషన్ అభ్యర్థి. 1976 ఎన్నికల మాదిరే, ఎస్. వేణుగోపాలరెడ్డి ఈ ఎన్నికలో కూడా వెంట్రుకవాసిలో తప్పిపోయారు. అయనమీద రామిరెడ్డి 521 ఓట్ల మెజారిటీతో, 8 లెక్కింపులో గెలుపొందారు.

ఉపాధ్యాయ ఎన్నికలలో మొదటి నుంచీ, వారిసంఘాల ప్రాబల్యం, ప్రాధాన్యంజాస్తి. సంఘాల బలాబలాలనుబట్టి ఫలితం నిర్ణయమౌతూ వుంటుంది. ఈ ఎన్నికలో రామిరెడ్డి విజయం సంఘ పరమైనదే; వేణుగోపాలరెడ్డి ఓటమికి, ఏ సంస్థా మద్దతునివ్వకపోవడంకూడా ఒక కారణం.

పోతే, ఈ ఎన్నికలో రామిరెడ్డికి 1929 మొదటి ఓట్లువస్తే, వేణుగోపాలరెడ్డికి 1536 వచ్చాయి. మిగతా అభ్యర్థులకు వచ్చిన మొదటి ఓట్లివీ - అవిలాల వెంకట్రామిరెడ్డి 575; ఇ లక్ష్మణరావు 731; కె. వి. రమణారెడ్డి 214; కొడవలూరు దశరథరామయ్య 3; డాక్టర్ వై. రామస్వామినాయుడు 488; సత్యనారాయణరాజు 751. పోలైన మొత్తం ఓట్లు 6318



టి. రామరెడ్డి

మొదటి లెక్కింపులో ఏ అభ్యర్థికి గెలవదగినన్ని ఓట్లు రాకేం పోలైన మొత్తం ఓట్లలో సగానికంటె ఎక్కువగా వస్తే ఆ అభ్యర్థి గెల్చినట్లు, అన్ని ఎవరికీ రాకుంటే రెండవ ఓట్లు లెక్క తీస్తారు. తక్కువ ఓట్లు వచ్చిన కె దశరథ రామయ్య, కె.వి.రమణారెడ్డి అట్లా రెండు, మూడు లెక్కింపుల్లో తొలగింపబడ్డారు తర్వాత వంతు రామస్వామినాయుడిది. మొదట ఐద్దరు, రామస్వామినాయుడు రెండవ ఓట్లు కలసి, రామిరెడ్డికి 2120: వేణుగోపాలరెడ్డికి 1700; సత్యనారాయణరాజుకు 860; లక్ష్మణరావుకు 781: వెంకట్రామరెడ్డికి 646 ఓట్లు అయ్యాయి అప్పటికి ఫలితం తేలలేదు.

ఐదవ లెక్కింపులో ఎం వెంకట్రామిరెడ్డి ఎలిమినేట్ అయ్యారు. అయన రెండవఓట్లు రామిరెడ్డికి 165 వచ్చి, మొత్తం 2285, వేణుగోపాలరెడ్డికి

—తరువా 10 వ పేజీలో

ఉపాధ్యాయ స్థానం : 1958 నుంచి

సంవత్సరం	మొత్తం ఓటర్లు	పోలైన ఓట్లు	గెలిచిన అభ్యర్థి	అతనికి వచ్చిన ఓట్లు
1958	—	—	సింగరాజు రామకృష్ణయ్య	—
1964	2674	2200	సింగరాజు రామకృష్ణయ్య	1074 (మొదటి లెక్కింపు)
1070	4748	3590	సింగరాజు రామకృష్ణయ్య	2901 (మొదటి లెక్కింపు)
1976	—	4668	ఎం మాధవరావు	1895 (ఐదవ లెక్కింపు)
1982	7221	6312	డి రామరెడ్డి	1929 (ఏడవ లెక్కింపు)

గొప్ప తగ్గింపు ధరలు

(నిర్ణయించిన వస్త్రములపై మాత్రమే)

మంచి అవకాశం

10% నుండి 20% వరకు

తగ్గింపు

స్టాకు వున్నంత వరకు మాత్రమే

మఫత్‌లాల్ షోరూము

ట్రంకురోడ్డు - నెల్లూరు

తొందెపు బ్రదర్సు

మావద్ద సూటింగులు, షర్టింగులు, చీరలు సరిక్రొత్త డిజైనులు వచ్చివున్నవి

అన్ని కాన్వెంటుల, స్కూళ్ళ యూనిఫారములు మా ప్రత్యేకత

మెట్ట, మాగాణిభూముల అమ్మకపు

వేలం ప్రకటన

నెల్లూరు జిల్లా యిందుకూరుపేట తాలూకా మైపాడుగ్రామములో వేంచేసి యున్న శ్రీ ప్రసన్న విశ్వేశ్వరస్వామివారి దేవస్థానము హక్కు అనుభవములో నుండి గంగపట్నం మజరా కొలువ మూలకంగ అను ప్రదేశములోనున్న ఎ 202 56 సెంట్లు మెట్ట మాగాణిభూములు వెంకన్నపాలెంలోనున్న మెట్ట ఎ. 4-29 సెంట్లున్నూ అమ్మకపువేలం హైదరాబాదు ఎండోమెంట్సు కమీషనరువారి ఉత్తర్వు ఆర్‌సి. నెం. ఎం 3/ఎం ఎ. 10/1980 11-6-81 తేది ప్రకారం 7-7-82 తేది: తే 28-7-82 దీలలో ఉదయం 8 గం నుండి గంగపట్నం గ్రామపంచాయితీ ఆఫీసు దగ్గర బహిరంగవేలం వేయబడును 1. ప్లాటు 1:కి ఎ. 5-00 నుండి ఎ. 6-00 ల వరకు మెట్ట భూములు, మాగాణిభూములు ప్లాట్లు వేయబడియున్నవి.

2. సదరు అమ్మకమునకు ముందుగా ప్రతి ప్లాటునకు పేలందరావలెను రు 1000 లు పై దేవస్థానము కార్యనిర్వహణాధికారివద్ద చెల్లింపవలయును.

3. హెచ్చు పాటదారుని డిపాజిటు తప్ప మిగతా డిపాజిట్లు పాట అయిన వెంటనే వాపసు చేయబడును.

4 పాట తెగినవెంటనే హెచ్చుపాటదారుడు మొత్తంలో 1/3 వ వంతు సైకమూ (అనగా దరావతుతో కలిపి) పై దేవస్థానము కార్యనిర్వహణాధికారివద్ద చెల్లించవలయును.

5 మిగిలిన అమ్మకపు వేలంపాట షరతులు శ్రీ స్వామివారి దేవస్థానము ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

మైపాడు గ్రామం — వి. పేరయ్య

తే 6-7-82 ది — కార్యనిర్వహణాధికారి.

"మాకు కావల్సింది సీట్లు- ఉచిత విద్య కాదు!"

విద్యావిధానంలో ప్రభుత్వం వేస్తున్న 'పిల్లి మొగ్గలు' విద్యార్థుల జీవితాలతో ఎంతగా చెలగాటాలాడుతున్నవో కావలి జవహర్ భారతి ఇంటర్మీడియెట్ వ్యవహారం చూస్తే తెలుస్తుంది. జవహర్ భారతి ఇంటర్మీడియెట్‌లో ఈ సంవత్సరం మూడు సెక్షన్లు రద్దు చేశారు.

మూడు సెక్షన్లెందుకు రద్దు చేయవలసి వచ్చిందంటే, అది మనకు వివరించిన విద్యాశాఖవారి ప్రకారం ఇంటర్మీడియెట్ స్థాయిదాకా విద్యార్థులందరికీ ఉచిత విద్యావకాశం కల్పించాలని ప్రభుత్వం తలపెట్టిన మంచిపని, అమ్మవారిని చేయబోతే కోతి అయిందన్నట్లు తయారైంది.

జవహర్ భారతిలో ఇంటర్మీడియెట్‌లో తొమ్మిది సెక్షన్లున్నాయి. అవే చాలకుండా వుంటే ఈ సంవత్సరం వాటిలో మూడు సెక్షన్లను రద్దు చేసుకోక తప్పని పరిస్థితి యేర్పడింది. విరుదు 1400 మంది దరఖాస్తులు పేస్తే, సెక్షనుకు వంద మంది లెక్కన 900 మందికి మాత్రమే సీట్లు ఇవ్వగల్గారు. ఈసారి దరఖాస్తుల సంఖ్య యింకా పెరిగింది. కావలి తాలూకాలోని మొత్తం 12 హైస్కూళ్ళలో 10 తరగతి పాసైన 800 మందికి గాక, ప్రయివేటుగా పాసైనవారు మరొక 800 మంది దాకా వున్నారు. వీరు గాక ఇతర ప్రాంతాల నుంచి దరఖాస్తులు పంపే వారి సంఖ్య కూడా ఎక్కువగానే వుంటుంది.

ఇంటర్ విద్యార్థుల గోడు

ఇంత మంది విద్యార్థులకు తాలూకాలో వున్నవి రెండే రెండు కాలేజీలు: ఒకటి- జవహర్ భారతి, మరొకటి ఎ. బి. ఎం. జూనియర్ కాలేజి. జవహర్ భారతిలో తొమ్మిది సెక్షనలో ప్రభుత్వ ఆర్థిక సహాయం లభిస్తున్నది ఆరింటికి మాత్రమే! మిగిలిన మూడు అన్ ఎయిడెడ్ సెక్షను. వీటిని భరించడం కాలేజికి తలకుమించిన పనైపోయింది. అందుగ్గాను కాలేజి పాలకవర్గం ప్రతి విద్యార్థి ఒక సంవత్సరానికి రు 210 లు ఫీజులు వేసింది. ఫీజు లేకుండా చదువుకునే మహాభాగ్యమునుకునే విద్యార్థులు, సంవత్సరానికి రు 210 లు చెల్లించి పెద్ద ఎత్తున ఆందోళన చేశారు: ఆ విధంగా ఆ మూడు ఇంటర్మీడియట్‌ను తొమ్మిది సెక్షన్లతో పెట్టుకొన్నారు.

ఐతే యిప్పుడు ప్రభుత్వం ఇంటర్మీడియెట్ దాకా ఉచిత విద్య కల్పించడంతో విద్యార్థులనుండి ఎటువంటి ఫీజు వసూలు చేసే అవకాశం లేకపోయింది: అందువల్ల అన్ ఎయిడెడ్‌గా సాగుతున్న మూడు సెక్షనను తీసేయక తప్పని పరిస్థితి యేర్పడింది. ఉచిత విద్య మంచిదే, సంతోషించదగిందే, ఆహ్వానించదగిందే! కాని అందువల్ల ఈ బెడద దాపురించింది: దాంతో ఎందుకొచ్చిన ఉచిత విద్యరా బాబూ అని విద్యార్థులు అల్లాడిపోతున్నారు.

—తరువ 11 వ పేజీలో

10 వ తరగతి ఫలితాల్లో జిల్లాకు తొమ్మిదో స్థానం!

పదవతరగతి పరీక్షాఫలితాలలో మన జిల్లాకు రాష్ట్రం మొత్తంమీద తొమ్మిదవ స్థానం లభించింది. రాష్ట్రంలో, 89.01 శాతంతో కరీంనగర్ జిల్లా ప్రథమంగా వుండగా, మనజిల్లాకు 67.88 శాతం లభించింది.


జిల్లాలో పరీక్షకు కూర్చున్న బాలుర సంఖ్య 6890; బాలికలు 3067; పాసైన బాలురు 4617, బాలికలు 2142; అందులో 861 మంది బాలురు, 537 మంది బాలికలు ఫస్ట్‌క్లాస్ సాధించారు. మొత్తం గామూస్తే 9957 మంది పరీక్షకు హాజరై, 6759 మంది ఉత్తీర్ణులైనారు.

10 తరగతి ఫలితాలు అందినంత వరకు యాజమాన్యము వారిగా పాఠశాలలు కూడా వెంటనే పత్రిక ప్రచురిస్తాము.

	కూర్చున్నవారు	పాసైనవారు	శాతం
నెల్లూరుటౌన్:-			
విశ్వభారతి	22	21	96
సైంట్ జోసఫ్			
(ఇంగ్లీషు)	86	76	88
,, (తెలుగు)	122	104	85
సైంట్ పీటర్సు	175	109	62
కొత్తపాళెం	22	22	100
కామిరెడ్డిపాడు	30	30	100
కావలి			
ఎ. బి. ఎం.	180	149	83
విశ్వోదయ			
బాలికలు	118	92	78
జి.హె.(బాలికలు)	101	60	60
జి.హె. (బాలురు)	194	95	49
అనంతసాగరం	62	61	98
శేషన్న	33	32	97
తోటపల్లి			
గూడూరు	42	40	95

పదవ తరగతి పరీక్షాఫలితాలు

మహిమలూరు	43	41	95
ఆంధుకూరుపేట			
(ఎం.కె.ఆర్)	100	88	88
కోవూరు	82	69	84
బ్రాహ్మణక్రాక	39	32	82
సైదాపురం	57	46	81
జలదంకి	22	16	73
ఇనుకపల్లి	44	23	52
కరటంపాడు	22	14	64
మేనకూరు	40	33	82
తిక్కవరం	9	6	67
వెన్నూరు	64	52	81
దక్కిలి	31	27	87
చిట్టమూరు			
జి. హె.	160	95	59
కలివేలు	62	46	74
వాగొండ	14	10	71
వెంకటగిరి			
(బాలికలు)	103	56	54
జయంపు	30	18	60



అందమైన దృఢమైన బీరువాలకు



డీలర్స్:

రావ్ అండ్ రామ్

నెం. 4. వి. వి. బిల్డింగ్స్, ట్రంకురోడ్డు-ఫోన్ 4497 నెల్లూరు

మావద్ద
ఎక్సైడ్ బ్యాటరీలు, ఆఫీసు ఫర్నిచర్స్, నవారు ఫోల్డింగ్ మంచములు వైరు మంచములు మరియు "ఆల్లారామ్" బీరువాలు, హోల్ సేల్ గాను రిటైలుగాను లభించును.

జమీన్ రైతు చందా
సంవత్సరం చందా రు. 40-00
6 నెలలకు రు. 20-00

ఆత్మకూరు పోలేరమ్మపొలాన్నే స్వాహా చేసేశారు!

ఆత్మకూరులో పోలేరమ్మగుడికి సంబంధించిన 91 సెంట్ల మాగాణిని ఊరి పెద్దలే కాజేసిన వైనం బయటపడింది. ఆ భూమి గుడిపూజారులకు, ముత్తరాశి వారికి యిచ్చిన దాకిరిమాన్యమట. ఐతే అది గుడికి పుణ్యం యివ్వడం మానకొని చాలాకాలమైందట. ఒకగ్రామపెద్ద ఆ భూమిని వేలికెక్కించుకొని, తనవారిపేర జమవేసుకున్నారట; తర్వాత కొన్నాళ్ళకు

జిల్లావార్తలు

ఆపొలాన్ని లక్షణంగా అమ్ముకొని సొమ్ముచేసుకున్నారట. ఇటీవల ఆఆలయ ధర్మకర్తలమండలి అధ్యక్షుడుగా నియమితుడైన శ్రీ యు ఈశ్వరయ్య ఈ భూ ఆక్రమణోదంతం బయటపెట్టా. ప్రభుత్వరికార్డుల్లో ఈభూముల సర్వే నెంబరు పోలేరమ్మ ఆలయంపేరవున్నా, దాన్ని కనబర్చకుండాచేసి, తమ యిష్టం వచ్చినట్లు అమ్మేశారని ఆరోపించారు. ఈస్వాహాసంగాత్ని వెంటనే దర్యాప్తు చేయించాల్సిందిగా ఆయన జిల్లాకలెక్టరుకు విజ్ఞప్తిచేశారు.

మన్నారుపోలూరులో కాలేజి భవనాలు

సూళ్ళూరుపేట డిగ్రీకాలేజి భవనాలను మన్నారుపోలూరులో నిర్మిస్తే మంచిదని, కలెక్టర్ కుమారి కె. సుజాతారావు అభిప్రాయపడ్డారు. సూళ్ళూరుపేట డిగ్రీ కాలేజిని మొదట హైస్కూలు ప్రక్కనే కట్టాలని అనుకొన్నారు. ఐతే అక్కడిప్పుడు హైస్కూలుతోపాటు, జూనియర్ కాలేజి, షాపింగ్ కాంప్లెక్స్ వున్నాయి. వీటన్నిటివల్ల ప్లేగ్రౌండ్‌కూడా తగ్గిపోయింది. కాబట్టి ఆ భవనాలను మన్నారు

—తరువ 8 పేజీలో

70 సీట్లు- 2300 దరఖాస్తులు

వెంకటగిరి ఐ. టి. ఐ. దరఖాస్తులవర్షంలో తడిసి ముద్దయిపోతున్నది. ఈసంస్థలో వుండేవి 70సీట్లు దానికిగానుఇప్పటివరకు 2300 మంది దరఖాస్తుచేశారట. అంటే ఒక్కసీటుకు 32 మంది పోటీపడుతున్నారన్నమాట. జైలోలో చదువుల తల్లికి!

అభినందనలు



గూడూరు కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగుసొసైటి లిమిటెడ్‌కుజరిగిన ఎన్నికలలో శ్రీయుతులు

మనుబోలు వరదా రెడ్డి

(గూడూరు తాలూకా తెలుగుదేశం కమిటీ ఉపాధ్యక్షుల)


అధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవముగా ఎన్నికైనారు.

ఈ ఎన్నికలు ఆంధ్రరాష్ట్రంలో 'తెలుగుదేశం' పార్టీకి యిది తొలి విజయమని భావిస్తూ రాబోవు "తెలుగుదేశం" భవిష్యత్తుకు యిది శుభసూచకమని తెలియజేయుచున్నాము.

మిత్రుడు వరదారెడ్డి ప్రజాసేవలో అహర్నిశం కృషి చేస్తారని ఆశిస్తున్నాము.

వై. చలపతిరావు B. Com. B. L.

మరియు గూడూరు తాలూకా 'తెలుగుదేశం' కమిటీ



మొండి గోడల్తోవున్న గూడూరు హరిజన గిరిజన కాలనీ

గూడూరు కాలనీ గోడు!

నిత్యం హరిజనగిరిజన బలహీనవర్గాల తారకమంత్రం కోరి భజించే సర్కారు స్వాములు, వాస్తవంలో వారికి చేస్తున్న సేవయేమిటో, దాని నిజరూపమేమిటో, కన్నులారా తిలకించి తరించాలంటే, గూడూరువెళ్లాలి. గూడూరు శివార్లలో ఒక కాలనీవుంది. అందులో కూలిపోతున్న యిళ్ళు, పగుళ్ళుబారుతున్న గోడలు, ఏలిన వారి చిత్తశుద్ధికి నిజాయితీకి నిదర్శనాలుగా నిలువబడ్డాయి.

ఒకయేడూ, రెండేళ్లూకాదు..ఒకదశాబ్దంగా నిర్మిస్తున్న... నిర్మిస్తూనేవున్న కాలం కాటువేసిన కాలనీ అది. 'తూర్పుగూడూరు మందబయలు'ని ఆ ప్రాంతానికి పేరు. అస్థలంలో హరిజనగిరిజనాది బలహీన వర్గాలకు యిళ్ళు కట్టించివ్వాలని, పాపం, ప్రభుత్వసంకల్పం. పదేళ్ళనాటి యోచన అది. 1972లో, అప్పటి ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు నెల్లూరుజిల్లాకు విజయం చేసిన సందర్భంలో, ఆయన 'అమృతహస్తాల'తో అక్కడొక పునాదిరాయికూడా పాతించి, 103 పట్టాలు పంచిపెట్టించారుకూడా! ఆ వెంటనే ఆ స్థలంలో 16 యిళ్ళు కట్టించడంకూడా జరిగింది. ఐతే గూడూరు 'పెద్దల'కు ఎందువల్లనో ఆ కాలనీ కళ్లలోని నలుసయింది. అది గ్రామసముదాయానికి చెందిన స్థలమని, పశువులమందల బయలని, అందులో యిళ్ళుకట్టించరాదని కొందరు భూస్వాములు కోర్టుకువెళ్ళి స్టే తీసుకరావడమేగాక, అప్పటికి కట్టిన యిళ్ళనుకూడా నేలమట్టంచేయించారు.

తర్వాత 1974 లో అప్పటి డి.ఆర్.ఓ. శ్రీ హెచ్.కె. రావు ఆ ప్రదేశాన్ని స్వయంగాచూసి, పేదవారలకు అది అనువైనదే. అందుబాటులో వుండేదని నిర్ణయించి, అక్కడ తిరిగి యిళ్లు కట్టించాల్సిందిగా ఆదేశించారు. దానిమీద గూడూరు భూస్వాములు కోర్టుకువెళ్ళి, అధికారులెవ్వరూ ఆ ప్రాంతంలో దిగరాదని ఇంజంక్షన్ ఉత్తర్వులుతెచ్చారు. ఐతే దానిమీద తీర్పుమాత్రం భూస్వాములకు ప్రతికూలంగావచ్చింది.

ఈమలగులాల్లోనే ఎనిమిదేళ్ళు గడిచిపోయాయి. తర్వాత 1980 జనవరిలో 'హడ్కో' సంస్థ ఆకాలనీలో 164యిళ్ళు కట్టించడానికి పూనుకొని, 9 లక్షల రూపాయలు మంజూరుచేసింది. అందులో తొలివిడతగా మూడులక్షలు విడుదల చేశారు; 142 యిళ్ళపని మొదలుపెట్టారు.

గట్టిగా పనిచేస్తే ఆరునెలల్లో పూర్తిచేయదగిన ఆ యిళ్ళు, రెండేళ్ళనాటినా

పదేళ్లక్రితం పునాదివేశారు- మూడేళ్లక్రితం మొదలుపెట్టారు- ఈనాటికీ పూర్తి చేయలేకున్నారు!

యింతదాకా పూర్తికాలేకున్నాయి. కొన్ని యిళ్ళు కట్టడంలోనే పగుళ్లిచ్చాయి, వర్షానికి తరవడం, గోడలుపడిపోవడంతో పని నిలిపేశారు. అప్పట్లో ఈ వ్యవహారమంతా 'జమీన్‌రైతు'లో పోటోలతోసహా వచ్చింది: దానితో అప్పటి కలెక్టరు శ్రీ టి. మునిరత్నం కాలనీని తనిఖీచేసి, నిర్మాణం పనిత్వరితగా జరిగేయేర్పాట్లు చేశారు; లేకపోతే కఠినచర్య తీసుకొంటామని హెచ్చరించినవాస్తు.

ఐనా అధికారులుసపిచక్కిటనట్లు కూడా లేదు ఈదేశంలో ప్రభుత్వయంత్రాంగమనే మత్తగజం అంకుశంతో పొడిచినా కదలదని దెబ్బతగలకుండోసారి స్పష్టమైంది.


కాలనీలో మొత్తం 142 యిళ్ళకుగాను 90 యిళ్ళకు గోడలు పూర్తయ్యాయి, స్లాబ్కూడా వేశారు; కాని తలుపులు కిటికీలులేవు. మరో 20 యిళ్ళకు పునాదులుతీసి నిలిపేశారు. మిగిలిన యిళ్ళపని అసలు ప్రారంభమే కాలేదు; ఐనా పూర్తికాని యిళ్ళలోనే కొందరు కాపురముంటున్నారు, వారిసామాను ఎవరికి చెప్పుకొని వాళ్ళు తీసుకుపోతున్నారు. ఇంటికి యింటికీ హద్దులులేవు.

కాలనీనామంబేరపెట్టంలేదు 'తేయించి, పని మొదలుపెడితే, కాస్త నమ్మకం

—తరువ 11 పేజీలో

Kelvinator

REFRIGERATORS



sold and serviced in over 140 countries

స్టాకిస్టు (సేల్స్ & సర్వీస్)

సాయినాథ్ & కంపెని

(స్థాపితం: 1939) నెల్లూరు ఫోన్: 5078

ఫోన్: 4896

Zarina Fancies

జరీనా ఫ్యాన్సీస్

18, జలగం వెంగళరావు బిల్డింగ్స్ — నెల్లూరు.

మీకు కావలసిన అన్ని రకముల సూట్‌కేసులు, కాస్మటిక్సు, బ్యాంగిల్సు, ప్లాస్టిక్ లేడీసు బ్యాగులు, ట్రావెల్ బ్యాగులు, వైరుబ్యాగులు, బెల్ట్‌గ్లాస్ మొదలగు అన్ని రకముల ఫ్యాన్సీ సామానులు సరసమైన ధరలకు మావద్ద లభించును.

అన్నపూర్ణ గోల్డుకవరింగ్ ఆభరణములు అన్ని వయస్సులవారికి లభించును ఒక పర్యాయం విచ్చేయండి.

స్థాపితం: 1980 ఫోన్ నెం: 4113 3459

శ్రీభవాని I.T.I.

(భారతప్రభుత్వ అనుమతి పొందిన సంస్థ)

రంగనాయకులపేట నెల్లూరు.

* ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ వగైరా కోర్సులు కలవు.
* విద్యార్థులకు హాస్టల్ వసతి కలదు

నెల్లూరు నుబ్బలక్ష్మి
విమర్శకుడు

వాతావరణం

ఎడగారు పైరుపెట్టిన రైతులకు ఆందోళనకరంగా వుంది వర్షంలేదు: వేడిగాడ్పులు. ఫిల్టర్ పాయింట్లలో నీరు తగ్గిపోయింది ఇంకా కొన్నిరోజులు ఈవాతావరణం కొనసాగితే పాయింట్లలో నీరు పూర్తిగాపోతుంది; పైరు ఈవగాని పక్కల పెర్లేనివట్లవుతుంది ప్రకృతి కరుణిస్తే తప్ప రైతు బయటపడలేడు

మంచినీటి బెల్లాగ్రామాలు కొన్నిటిలో కటకటలాగా వున్నట్లుంది. మెట్టకాలాకాల పరిస్థితి ఏమిటోమరి?

కేంద్రమంత్రి

కేంద్ర రైల్వే సహాయ మంత్రి శ్రీ జాఫర్ షరీఫ్ 5 తేది మొగుడూరు వెళ్తూ, గూడూరు స్టేషన్‌లో రైలాగినప్పుడు, కాసేపు ప్లాట్‌ఫారం పగ్గైరాలు కలియ తిరిగాడట. మంత్రిగారుకదా, రైలెక్కినా, దిగినా ఊర్కేపోదు; 'తనిఖీ' అనే అధికార ముద్ర వేసుకొంటుంది. ఒకవేళ ఆయన అర్జెంటుగా లావెటరీలోకి దూరితే, అది అకస్మిక తనిఖీ అవిధిమకొంటుంది.

మంత్రిగారు రైలుదిగిన సుమారు పవిగట్టిన గూడూరు పత్రికా విలేఖరి, లయన్స్ కోఆఫికారి జి. సురేంద్రనాథ్, అప్పటికిప్పుడాగా వినతిపత్రం తయారు చేయించి, ఆయనకు సమర్పించుకున్నాడు. హైదరాబాదు ఎక్స్‌ప్రెస్‌లో గూడూరు కోటాను 20 నుంచి 30 చెర్తులకు పెంచాల్సిందిగా అందులోకోరాడు. అందుకు మంత్రి తలవూపాడట. ఇంతలో గార్డు జండా వూపడంతో మంత్రి రైలెక్కాడు.

ఒక ఎం. ఎల్. ఎ సూచన

మొన్నసాయంత్రం ఒక ఎం. ఎల్. ఎ. (నుందరరామయ్య అనుకుంటాడేమో మా మంత్రి, కాదు!) మా ఆఫీసుకు వచ్చాడు, వట్టభద్రుల ఫలితం అతనిని కదలించినట్లుంది.

"మన జిల్లాలో ముఖ్యమంత్రి కావలసినవాడు, కాగలవాడు జనార్దనరెడ్డి ఒక్కడే అటునంటి జనార్దనరెడ్డి అందరినీ దూరంచేసుకొని కానుంచీనుకైపోవడం ఎవరికీ మంచిదికాదు ప్రతి ఎన్నికలోనూ ఆయన ఓడిపోతున్నాడు; ఇప్పుడు పట్టభద్రుల నియోజకవర్గంలోనూ అదే జరిగింది; మున్ముందు ఏ ఎన్నిక జరిగినా ఫలితం ఈవిధంగావే వుంటుంది; ఎన్నికలొస్తున్నాయి. ఆయన ఇప్పుడైనా తన వైఖరి మార్చుకోవాలి. దున్నలహోలిప్పే వారిని దూరంగాపెట్టాలి. దూరమైనవారిని దగ్గరకు చేర్చుకోవాలి. తనకు వ్యతిరేకు లెవరూ లేరనిపించాలి. ఆయనలో అటు వంటి మార్పు వస్తే వదకొండుపీట్లూ ఆయనవే: అంటే ఇందిరాకాంగ్రెస్‌వే. లేకుంటే ఒక్కటీరాదు. ఇది అక్షరాలా నిజం. మీరైనా ఆయనకు చెప్పగలవారు మీరు తప్ప ఇంకెవరూ లేరు."

ఇదీ ఆ ఎం.ఎల్.ఎ ప్రవంగసారాంశం, ఇది ఓటమిపొందో, పూపిరాడకపోగరడాగతంగా చెల్వడిన మాటలుగా కనవడలేదు. హృదయగతంగా వచ్చిన పలుకులవే అనిపించింది. అయినా జనార్దనరెడ్డిగారు ఒకరుచెప్పదగినవారా? చెప్పవలసినవారా? అందులో మేము చెప్పడము, అయనవినడమూవా? ఎప్పేళ్ల వాటి పంగతది? ఆ ఎం. ఎల్. ఎ ఆవేదనను, ఆకాంక్షను మేము అవగతం చేసుకున్నాము. అయన ఆకాంక్ష నెరవేరితే ఆనందించేవారిలో మేము మొదటి వారమవుతాము. ప్రస్తుతానికి మేము చేయగలిగింగదే!

సుచిత్రా పరిణయంలో విచిత్ర పరిణామం!

ప్రేమపక్షులను రక్షించడానికి పోలీసు తుపాకీ పేల్చాల్సి వచ్చింది. సుచిత్రా పరిణయంలో ఇదొక విచిత్ర పరిణామం!

సుచిత్రా పరిణయ వృత్తాంతం పాఠకులకు తెలిగిందే! వలభయ్యోపడిలో వున్న వేణుంబాక విజయకుమార్‌రెడ్డిని స్వీట్ సెవన్టీన్ లోని సుచిత్ర వలచి, వరించి వివాహమాడటం, ఆ ప్రేమపక్షులు ఎవరికీ తెలియకుండా ఎగిరిపోయి, ఢిల్లీ, కాశ్మీర్, విశాఖ వగైరా ప్రాంతాలలో విహరించి, హైదరాబాద్ చేరుకోవటం, అక్కడ విజయకుమార్ ముందు జాగ్రత్తతో హైకోర్టులో అంటిసిపేటరీ బెయిల్ తీసుకోవడం; తర్వాత 29 తేది వెల్లూరు వచ్చి కోర్టులో హాజరుకావడం; కోర్టులో సుచిత్ర మైవరు తీరని పిల్లలని ఆమె తల్లికండ్రులు వాదించడం; కోర్టు ప్రేమికులకు అనుకూలంగా తీర్పు యివ్వడం- ఇదీ పూర్వగాథ.

కోర్టు ఉత్తర్వులో, ప్రతిరోజు ఉదయం ఇద్దరూ కోర్టుకు హాజరుకావాలనే షరతు విధించారు. ఆ ప్రకారం మొన్న 5 తేది ఉదయం సుచిత్రా విజయకుమార్ కార్లో కోర్టుకువచ్చి తిరిగి యింటికి వెళ్ళుకున్నారట కారుకొండాయపాళెంగేటు ప్రాంతానికి చేరేవరకి, వెనకనే మరిరెండు కార్లవచ్చి అటకాయించాయట ఆ రెండు కార్లనిండుకూ రౌడీలట: కత్తులు కటార్లతో వున్నారట.



గూడూరులో రైల్వే మంత్రికి జాఫర్ షరీఫ్‌కు వినతిపత్రమిస్తున్న లయన్స్ కోఆఫికారి జి. సురేంద్రనాథ్.

ఐతే, విజయకుమార్‌రెడ్డి తెలివిగా కారును లెవల్ క్రాసింగ్ దాటించి గేటు వేయించేశాడట: రౌడీలు, విజయకుమార్ రెడ్డికి వెనుకగా వస్తుండిన పోలీసు ఎస్కార్ట్ కారును అటకాయించి, దాని డ్రైవరును, ఒక కానిస్టేబుల్‌ని బయటకు లాగి కొట్టాడట. పరిస్థితి విషమించేట్లు వుండటంలో కారులోని మరొక కానిస్టేబుల్ కారులోనుండి తుపాకి పైకి కాల్చారట. ఆ గుండు కారు టాప్ మంచి పైకి దూసుకపోయిందట. అంతే: తుపాకీ శ్రేణుడు శబ్దం వినగానే ఎక్కడి వాళ్ళక్కడ చెల్లాచెదరైపోయారట ప్రేమికులకారు రుమ్మంటూ వెళ్ళిపోయింది.

—ఇది జరిగింది. కానీ ఇది యింత దూరం రాకుండావుంటే బాగుండేది. విజయకుమార్, సుచిత్ర పరిణయానికి న్యాయస్థానం ఆమోదముద్ర వేసిన తర్వాత, ఇక ఎవరూ చేయగల్గిందేమీ లేదు. అసలు సుచిత్ర తల్లిదండ్రులు ముందే జాగ్రత్తపడివుండాలి: అమ్మాయిని కట్టుదిట్టంలో పెట్టివుండాలి. ఇప్పుడంతా

—కారవ 12 పేజీలో

రాశి సిమెంటు

నాణ్యతకు – నిఖర తూకానికి – మన్నికకు నమ్మకమైనది
ఇప్పుడు భవన నిర్మాణానికి – విరివిగా వాడబడుచున్నది.

ఆథరైజ్డ్ స్టాకిస్టు :

దేవరాయ ఏజెన్సీస్

16/1018, హొగతోట (కె. వి. ఆర్. షెడ్డు దగ్గర)
నెల్లూరు-524 001
ఫోన్ : 4343

అభినందనలు

కూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గానికి జరిగిన ఎన్నికలలో మంత్రులను, అధికారులాన్ని ఎదుర్కొని మొదటి లెక్కింపులోనే ఘన విజయం సాధించి చరిత్ర పుటలకెక్కిన మన

వై. సి. రంగారెడ్డిగారికి

మా హార్దిక శుభాభినందనలు

రంగారెడ్డిగారి గెలుపుకు అహరహం కృషిచేసిన, వి. జె. పి. ఎన్నికల ప్రచార విజయసారథి

ఎం. వెంకయ్యనాయుడు MLA గారికి

మా ప్రత్యేక కృతజ్ఞతాభినందనలు

యేపిదమైన ఓటర్లకు లొంగక రంగారెడ్డిగారికి అఖండవిజయం చేకూర్చిన ఈ నియోజకవర్గ పట్టభద్రులకు

మా ధన్యవాదములు

- భవదీయులు -

మద్దినేని అన్నయ్యచౌదరి
డైరెక్టర్, కోహినూర్ మిల్స్ ఫ్యాక్టరీ

కంభం విజయరామిరెడ్డి ఎం ఎ
అధ్యక్షుడు, ఉదయగిరి వ్యవసాయాభివృద్ధి బ్యాంక్

గారినేని రమణయ్యనాయుడు,
ఉపాధ్యక్షుడు,
నెల్లూరు భూమి అభివృద్ధి బ్యాంకు

దువ్వూరు రాధాకృష్ణారెడ్డి బి ఎ.
ఉపాధ్యక్షుడు ఇందుకూరుపేట పమితి

సుంకర గాంధి
డైరక్టర్, కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు-నెల్లూరు.

ఆర్. డి. ప్రసాద్ చౌదరి
అధ్యక్షుడు
రూరల్ బ్యాంక్-ఉదయగిరి.

శ్రద్ధాంజలి



జననం : 30-12-1909

మరణము : 30-6-1982

కూరపాటి వరదరాజులునాయుడు B. A. L. T.

రిటైర్డ్ హెడ్మాస్టర్ - జిల్లాపరిషత్, నెల్లూరు.

పనుపులేటి భాగ్యలక్ష్మి, పనుపులేటి పాండురంగారావు కుమార్తె - అల్లుడు,
367/10, కామాక్షినగర్, వంతపేట - నెల్లూరు.

పట్టభద్రుల ఎన్నిక—బూత్‌వారీ ఓట్లు

పట్టభద్రుల నియోజకవర్గంలో వై. సి. రంగారెడ్డి, జి. రామమూర్తి గార లకు వచ్చిన ఓట్ల వివరాలను బూత్ వారీగా క్రింద ఇస్తున్నాము.

నెల్లూరు జిల్లా

పోలింగ్ కేంద్రం	రంగారెడ్డి	రామమూర్తి
ఉదయగిరి	20	33
వరికుంటపాడు	18	21
మర్రిపాడు	10	8
వింజమూరు	33	23
కలిగిరి	12	18
కావలి	205	166
కావలి	151	121
జలదంకి	12	18
చిట్రగుంట	45	32
కోవూరు	176	76
వార్తురాజుపాళెం	60	38
విడవలూరు	34	26
బుచ్చిరెడ్డిపాళెం	117	53
సిద్ధీపురం	24	13
అల్లూరు	94	55
ఆత్మకూరు	83	84
కావలియడవల్లి	15	3
అనంతసాగరం	20	18
సోమశిల	38	28
నెల్లూరు	268	81
నెల్లూరు	255	67
నెల్లూరు	257	88
నెల్లూరు	238	109
నెల్లూరు	213	80
నెల్లూరు	213	99
నెల్లూరు	183	125
నెల్లూరు	145	104
వెంకటాచలం	19	10
ఇందుకూరుపేట	45	38
పల్లెపాడు	10	10
తోటపల్లిగూడూరు	35	12
ఈదూరు-I	7	5
పొదలకూరు	21	33
కలువాయి	14	15
మహమ్మదాపురం	17	13
దేజర్ల	7	15
రాపూరు	18	26
దామూరు	1	7
కలిచేడు	19	17
గూడూరు	258	82
గూడూరు	109	42
చింతవరం	10	9
వెంకటగిరి	79	139
నాయుడుపేట	88	79
ఓజిలి	3	5
వాకాడు	21	99
అరవపాళెం	12	4
కోట	79	40
విద్యానగర్	28	78
సూళ్ళూరుపేట	119	72
శ్రీహరికోట	154	46
	4055	2468

చిత్తూరు జిల్లా

పోలింగ్ కేంద్రం	రంగారెడ్డి	రామమూర్తి
శ్రీకాళహస్తి	187	109
శ్రీకాళహస్తి	87	86
తొట్టంబేడు	67	18
వరదయ్యపాళెం	2	8
వత్యవేడు	38	15
నాగలాపురం	64	11
పుత్తూరు	102	44
వడమలపేట	74	7
కార్వేటినగరం	49	11
వస్సూరు	22	7
నగరి	37	23

—కారవ 12 పేజీలో

రంగారెడ్డి గెలుపు

(3వ పేజీ కారవ)

వచ్చాయి.

అసలు రామమూర్తిని బల పరచిన రాజకీయవాదులఅంచనా నెల్లూరు జిల్లాలో ఇద్దరూ సమానమైనా, చిత్తూరు జిల్లా మెజారిటీతో రామమూర్తి గెల్చి తీరుతాడని వారి అంచనా. వారి అంచనా తల్లక్రిందులైపోయింది. రెండు జిల్లాల్లో రంగారెడ్డిగారే ఢంకా బజాయించారు.

రామమూర్తి సామాన్యమైన అభ్యర్థి కాదు. ఎన్. జి. ఓ. ల వంటి సంఘటిత వర్గాలు ఆయన్ని బలపరుస్తున్నా యనుకున్నారు; రెండు జిల్లాలలోని మగ్గురు మంత్రులే కాక ఇం. కాం. శాసనసభ్యులు చాలమంది కాకుండా, కమ్యూనిస్టు పార్టీలుకూడా అతనిని బలపరచినందుల; సుబ్రహ్మణ్యం నాయుడు అభ్యర్థిత్వ వుపసంహరణ రామమూర్తికి అదనపు బలంచేకూర్చుతుం దని ఆశించారు. రామమూర్తివెనుకబడిన వర్గాలకుచెందినవాడైనందువల్ల ఎక్కువ సానుభూతి వుండివుండాలి. ఇన్ని అనుకూ లాలుండికూడా రామమూర్తి ఇంత ఘోరంగా ఓడిపోయాడంటే కారణం ఏమై వుండాలి?

రంగారెడ్డి, రామమూర్తి అభ్యర్థిత్వ వ్యరూప స్వభావాలలోనే తేడావుంది. రంగారెడ్డి స్థానికుడు, పాతవాడు, సౌమ్యుడు. నమ్రతాశీలి; అతను ఓటర్లను కలుసుకోవడం, ఓట్లు అడగడం సామభూతి దూరగాసేవిధంగా వుజ్జింది.

రామమూర్తికూడా పేరుకు స్థానికుడే కాని, నెల్లూరుకు అపరిచితుడు. ఉద్యోగ రీత్యా కావచ్చు, నెల్లూరుకు దూరంగా వుంటున్నాడు. రామమూర్తిలో సౌమ్యత కనబడదు ఓటర్లను కలుసుకోవటం, వారితో మాట్లాడటం, వారి సానుభూతి పొందటం అతనికి చేతగాదనే చెప్పాలి.

రంగారెడ్డి చాలాముందునుండి ప్రచా రం ప్రారంభించాడు; ఎంతో ముందుగా ఓటర్లను కలసుకున్నాడు అప్పటినుండి ఎడతెగకుండా అవిశ్రాంతంగా పని చేసు కొంటూవున్నాడు అతనికి మారుమూల పల్లెలోకూడా శ్రద్ధావక్తులతో పని చేసే వర్కర్లు వున్నారు; వారూ అహూరాత్రులు పనిచేశారు. ఏ ఓటరెవరో, ఎక్కడున్నాడో అనేది వారు ముందుగనే చూసిపెట్టు కొన్నారు. పోలింగ్ రోజుకు అవసరమైన వర్కర్లను ఇతర చోట్లనుండి వందలాదిగా దింపుకున్నారు. పకడ్బందీగా పోల్ చేయించుకున్నారు.

రామమూర్తి ఆలస్యంగా రంగంలో దిగాడు; విస్తృతంగా పర్యటించలేక పోయాడు, ఓటర్లందరినీ కలసుకోలేక పోయాడు. అతని తరఫున పనిచేసిన ఎన్. జి. ఓ. లకు ఎన్నికలలో అనుభవం లేక పోవడం వల్ల, అడిగించుకున్న వారేకాని ఏనాడూ ఒకర్ని అడిగినవారుకాదుకాబట్టి, ఓటర్లను మెప్పించడం ఒప్పించడం వారి చేత గాలేదు. పైగా వారి అధికారధోరణి ఒక విధంగా వ్యతిరేకఫలితాలనిచ్చిందా అని పించింది. పూర్తిగా విఫలలైనారు

రంగారెడ్డి బి జె పి అభ్యర్థి పార్టీపార్టీ అతని విజయానికి ఎంతో పై గా చేసింది. అర్థవనమ్మతో పనిచేసినవారు వారిలో ఒక్కరూలేరు చీలికఅనేది అసలేలేదు. ఒక్కవ్యక్తిగా, ఏకత్రాటిమీద నడిచారు. ఆడంబరాలు, ఆర్భాటాలు లేకుండా చల్లగాపనిచేశారు. తమబలాన్ని చాప క్రింద నీరులా వ్యాపింపజేస్తున్నారు; విజయఢంకా మ్రోగించుకున్నారు

రామమూర్తికి రాజకీయపార్టీల బలం వుజ్జింది. కమ్యూనిస్టుపార్టీలు ఆయన్ను బలపరచాయి; అది ఆయనకు అనుకూలతను చేకూర్చిందో, ప్రతికూల మైందో మేముచెప్పలేము ఇందిరా కాంగ్రెస్‌లోని జనార్దనరెడ్డి వర్గం జనార్దన రెడ్డి కోసంగా ఆయనకు పనిచేస్తే, జనార్దనరెడ్డి వ్యతిరేకవర్గం విశ్వంభింని ప్రతికూలంచేసింది. జనార్దనరెడ్డి రామ మూర్తి తన అభ్యర్థి అనుకున్నాడు, అతని విజయానికి అన్నివిధాల సహాయం

> **ఓటు వేయటం చేతగాని 500 పట్టభద్రులు!**
>
> పట్టభద్రులస్థానంలో పోలైన పదమూడు వేల ఓట్లలో ఐదు వందలు చెల్లకుండా పోయాయి అంటే ఓటు వేయడం చేతకాని పట్టభద్రులుకూడా ఉన్నారన్న మాట సిగ్గు! సిగ్గు!!

కృషిచేశాడు కాని రామమూర్తి మాత్రం జనార్దనరెడ్డి అభ్యర్థి అనిపించుకోవడానికి జంకాడు. తాను ఆయన అభ్యర్థిని కాదని చెప్పుకున్నాడు చిత్తూరు జిల్లాలో ఇద్దరు మంత్రులుండీ, రామమూర్తికేసిన మూడవరకేటాయి; రాజకీయపార్టీలచావవ, రాజకీయవాదుల సంబంధం రామమూర్తికి లాభించలేదు. రామమూర్తి అభ్యర్థిత్వాన్ని తనదిగా భావించి శ్రమించి వ్యయించారు జనార్దన రెడ్డికి కీర్తి దక్కలేదు.

ఈ ఎన్నికలో కొట్టవచ్చినట్లు కనబడిన ఒక సత్యాన్ని దాచలేకపోతున్నాము. 'రిగ్గింగ్' దొంగఓట్ల వ్యవహారం పట్టభద్రులే ఈ నైచ్యా నికి పాల్పడడం విచారకరం.

మొత్తానికి మేధావులు స్వచ్ఛ మైన ప్రతిపక్ష అభ్యర్థిని అభిమా నించారు. ఎంత స్వతంత్రుడను కున్నా, అధికారపార్టీతో సంబంధం పెట్టుకున్న అభ్యర్థిని తిరస్కరిం చారు. గాలి ఎటువీస్తుందీ ఈ ఎన్నికఒక సూచన.

అల్లూరు గ్రామపంచాయితి
టెండరు నోటీసు

ఈ క్రింద నిర్దేశింపబడిన పనులు జేయుటకు సీలువేయబడిన టెండర్లు తే 21—7—82 ది బుధవారము సాయంత్రము 4 గం॥లకు అల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయమునందు, కార్యనిర్వహణాధికారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరింపబడును.

ప్రతి టెండరు గ్రామపంచాయతీ కార్యాలయములో లభ్యమగు టెండరు నమూనాలో మాత్రమే దాఖలు చేయ బడవలయును. టెండరు షరతులు గ్రామపంచాయితీ కార్యాలయములో పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును

వరుస సంఖ్య	పని వివరం	అంచనా మొత్తము	ధరావత్తు	పని పూర్తిచేయ వలసిన తేది
1.	పి. గూడువారిపేట మెటల్ రోడ్డు రిపేర్లు	1600/-	80/-	31-8-82
2	సూకలపాటి సుందరరామిరెడ్డి యింటివద్దనుండి వలగట్ల వెంకట సుబ్బారెడ్డి యింటివరకు రోడ్డు రిపేర్లు	1050/-	55/-	31-8-82
3.	కలుగోలమ్మ దేవాలయమునుండి వెంగళగుంట తూమువరకు రోడ్డు మెటలు వేయుట	10,000/-	500/-	31-8-82
4.	బలిజపాలెంలో పసుపులేటి సుబ్బయ్య యింటినుండి హరిజనవాడ రోడ్డు వరకు రోడ్డు రిపేర్లు	5550/-	255/-	31-8-82
5.	అల్లూరుపేటలోని గంగ బావికి ప్లాటుఫారం రిపేర్లు చేయుట	6000/-	300/-	31-8-82
6.	అల్లూరుపేట 8వ వార్డులో ఓజిలి వర్చారెడ్డి యింటినుండి శివాలయం మీదుగా కలుజువాగు వరకు రోడ్డు రిపేర్లు	7000/-	350/-	31-8-82
7.	ఉప్పెనగుంట బావికి రివెట్‌మెంటు కట్టుట	8000/-	400/-	31-8-82
8.	ఆర్. బి. రోడ్డునుండి గవర్నమెంటు ఆసుపత్రి రోడ్డు చెరువు కట్ట వరకు రిపేర్లు	3600/-	180/-	31-8-82
9.	ఆర్. బి. రోడ్డునుండి గోగులపల్లిరోడ్డు గంధవరపు రమణారెడ్డి యింటివరకు రోడ్డు ఫారం జేయుట	5100/-	255/-	31-8-82
10.	అరుంధతివాడ కల్వర్టునుండి దశరాదేవాలయం వరకు మెటల్ రోడ్డు రిపేర్లు మరియు రోడ్డు సైడు డ్రయిను నిర్మించుట	8000/-	400/-	31-8-82
11,	గ్రామపంచాయితీ ఆఫీసునుండి గొల్లపాలెంవరకు నీటి సరఫరా పైపులైను నిర్మించుట మరియు Md. సిస్గీషా యింటివద్ద పబ్లిక్ కుళాయి వేయుట	10,000/-	500/-	31-8-82
12.	దుద్దుకూరువారివీధిలో నీటి సరఫరా పైపు లైను నిర్మించుట, పబ్లిక్ కుళాయి నిర్మించుట	5000/-	250/-	31 8-82
13.	బలిజపాలెం బిట్-2 నీటి సరఫరా లైను నిర్మించుట, పబ్లిక్ కుళాయిని నిర్మించుట	10,000/-	500/-	31-8 82
14.	బలిజపాలెం బిట్-1 నీటి సరఫరా లైను నిర్మించుట మరియు పబ్లిక్ కుళాయి నిర్మించుట.	8000/-	400/-	31-8 82
15.	కలుగోళమ్మ దేవాలయం వెనుక ప్రక్కగల రోడ్డునుండి మసీదు వరకు మంచినీటిసరఫరాలైను నిర్మించుట,పబ్లిక్‌కుళాయినిర్మించుట	6500/-	325/-	31-8 82
16.	కత్తులవారివీధిలోనికి నీటిసరఫరా లైను నిర్మించుట. పబ్లిక్ కుళాయి నిర్మించుట	7000/-	350	31-8-82
17.	పొంగూరువారివీధిలో టి. వి. సుబ్బానాయుడు యింటి వరకు నీటిసరఫరా లైనునిర్మించుట మరియు పబ్లిక్ కుళాయి నిర్మించుట	6500/-	525/-	31-8 82
18.	పోలీసు లైనువరకు నీటి సరఫరా లైను నిర్మించుట మరియు పబ్లిక్ కుళాయి నిర్మించుట	8000/-	400/-	31-8-82
19.	1982-83 సం॥ కావలసిన పబ్లిక్ హెల్తు మరియు కన్సర్వెన్సీ సామానులు సప్లయిచేయుట	—	200/-	—

6-7-82

చలంచర్ల సుబ్బయ్య
కార్యనిర్వహణాధికారి

వరా:- 1. అయిటము 1 నుండి 18 వరకు రిజిష్టర్డు (అల్లూరు గ్రామపంచాయితీ) కాంట్రాక్టర్ల టెండర్లు మాత్రమే స్వీకరింపబడును.

2. అయిటము నెం 19 కు అథరైజ్డు డీలర్లు మాత్రమే

జీతాలివ్వనిబోగోలుపంచాయతి

బోగోలు పంచాయతీలో పన్నెండు. ఎగ్జిక్యూటివ్ అధికారుల మధ్య జరుగుతున్న అంతఃకలహాల మూలంగా పంచాయతీ పాలన పూర్తిగా కుంటుపడింది. మీటింగులు జరిగి తీర్మానాలు చేసినా అవి కార్యరూపం దాల్చడం లేదు. ఫలితంగా ఉద్యోగులకు జీతాలు కూడా అందడం లేదు. ఈ పరిస్థితిని అరికట్టడానికి కలెక్టర్ ఇటీవల ప్రత్యేకాధికారిని నియమించారు.

బోగోలు పంచాయతీ

ఇటీవలికాలంలో బోగోలుపంచాయితీలో పన్నెండు. ఎగ్జిక్యూటివ్ అధికారులు మధ్య జరుగుతున్న అంతఃకలహాల మూలంగా పంచాయతీ పాలన పూర్తిగా కుంటుపడింది. మీటింగులు జరిగి తీర్మానాలు చేసినా అవి కార్యరూపం దాల్చడం లేదు. ఫలితంగా ఉద్యోగులకు జీతాలు కూడా అందడం లేదు. ఈ పరిస్థితిని అరికట్టడానికి కలెక్టర్ ఇటీవల ప్రత్యేకాధికారిని నియమించారు.

కలెక్టర్ 8 వ తేదీ మధ్యాహ్నం బోగోలు పంచాయతీ కార్యాలయంలో ఈ ప్రాంతంలో త్రీహరికోట ప్రాజెక్టుకు అనుబంధంగా వివిధ పరిశ్రమలు వెలుస్తున్నందున, ఇక్కడ పంచాయతీ పరిధిలో ఎక్కువ ఆదాయం వస్తుందని, ఇటీవల ఇక్కడ పనిచేసిన ఎగ్జిక్యూటివ్ అధికారులు ఆదాయాన్ని పంచుకోవడానికి కొట్లాడుకుంటున్నారని, ఇది మంచిపద్ధతి కాదని, ఇకపై ఇలాంటి పరిస్థితి పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ. శ్రీ ఎం. వెంకటరమణ, డిప్యూటీ కలెక్టర్ శ్రీ ఎం. వెంకటరత్నం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పోగోలు పంచాయతీ

ఇటీవలికాలంలో పోగోలుపంచాయితీలో పన్నెండు. ఎగ్జిక్యూటివ్ అధికారుల మధ్య జరుగుతున్న అంతఃకలహాల మూలంగా పంచాయతీ పాలన పూర్తిగా కుంటుపడింది. మీటింగులు జరిగి తీర్మానాలు చేసినా అవి కార్యరూపం దాల్చడం లేదు. ఫలితంగా ఉద్యోగులకు జీతాలు కూడా అందడం లేదు. ఈ పరిస్థితిని అరికట్టడానికి కలెక్టర్ ఇటీవల ప్రత్యేకాధికారిని నియమించారు.

కలెక్టర్ 8 వ తేదీ మధ్యాహ్నం పోగోలు పంచాయతీ కార్యాలయంలో ఈ ప్రాంతంలో త్రీహరికోట ప్రాజెక్టుకు అనుబంధంగా వివిధ పరిశ్రమలు వెలుస్తున్నందున, ఇక్కడ పంచాయతీ పరిధిలో ఎక్కువ ఆదాయం వస్తుందని, ఇటీవల ఇక్కడ పనిచేసిన ఎగ్జిక్యూటివ్ అధికారులు ఆదాయాన్ని పంచుకోవడానికి కొట్లాడుకుంటున్నారని, ఇది మంచిపద్ధతి కాదని, ఇకపై ఇలాంటి పరిస్థితి పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ.

'ప్రజాశక్తి' దర్శకుణ్ణి ఎందుకు తొలగించారు?

మాదాల రంగారావు నిర్మిస్తున్న "ప్రజాశక్తి" చిత్రానికి కొమ్మినేని కృష్ణమూర్తి అనే యువకుణ్ని దర్శకుడుగా మొదట నియమించారు కాని రెండు రోజులు షూటింగ్ జరిగినతర్వాత కొమ్మినేని కృష్ణమూర్తి షూటింగ్‌కు రావటం మానుకున్నారు. ఆయన్ని కారణం అడిగితే "వాలావున్నాయి లెండి-అవన్నీ పత్రికలకు ఎక్కించటందేనికి?" అన్నారు.

తర్వాత ఆ చిత్రం దర్శకత్వ బాధ్యతల్ని మాదాల రంగారావే వహించారు. దర్శకత్వం "నవతరం యూనిట్" అని అంటున్నారు.

ఇంతకీ అసలువిషయం ఏమిటంటే కొమ్మినేని కృష్ణమూర్తి దర్శకుడైనా, ఆయనకు ఏబాధ్యతా యివ్వకుండా, అంతా రంగారావే చూసుకుంటున్నారని, కృష్ణమూర్తికి కేవలం కుర్చీలో కూర్చోవటమే పనిఅని, కనీసం 'స్టార్ట్' 'కట్' అనికూడా చెప్పనీయకుండా అవనీ రంగారావే చేసుకుంటున్నారని ఈ పరిస్థితిలో తాను డైరెక్టరుగావుండడం యిష్టంలేక స్వచ్ఛం దంగా బయటకువచ్చానని ఆయన అన్నారు.

హిందీ 'గోరింటాకు' చిత్రంపై గోల!

దాసరి నారాయణరావు తెలుగులో దర్శకత్వం వహించిన 'గోరింటాకు'

> **సినిమా**
>
> కొలను బ్రహ్మానందరావు

చిత్రాన్ని హిందీలో 'మెహందీ రంగ్‌లాయేగీ' పేరున నటుడు మనోజ్‌కుమార్ దాసరి దర్శకత్వంలోనే నిర్మించారు. అది కొన్ని కేంద్రాల్లో విజయవంతంగా ప్రదర్శించబడుతోందికూడా.

'గోరింటాకు' కథకు తాను రాసిన 'ఇదేనా న్యాయం' నవల మూలమని, ఆ నవలలోని సన్నివేశాలు ఆ చిత్రంలో ఉన్నాయని రచయిత్రి ముప్పాళ్ళ రంగనాయకమ్మ లోగడ హైదరాబాదులోని కోర్టులో దావా వేసింది.

ఇప్పుడు మళ్ళీ ఈ హిందీ చిత్ర నిర్మాతపైనకూడా హైకోర్టులో రిట్‌పిటిషన్ వేసింది. చిత్రం విడుదలకాకుండా 'స్టే' తెచ్చుకుంది. జులై 7 లోగా ఆ హిందీ చిత్రాన్ని విడుదల చేయరాదని న్యాయమూర్తి ఉత్తర్వుచేస్తూ కేసును జులై 6 కేదీకి విచారణ జరుపుతామని అన్నారు.

ఛేంబర్ అధ్యక్షుడుగా ఎల్. వి. ప్రసాద్

ప్రముఖనిర్మాత, దర్శకుడు స్టుడియో అధినేత ఎల్. వి. ప్రసాద్ సౌత్ ఇండియన్ ఫిలిం ఛేంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

దక్షిణాది నిర్మాతలు, సెన్సారుబోర్డు వారు బిగపట్టుపట్టుకొని పోర్లాటలో వున్న పరిస్థితుల్లో సౌమ్యుడు, మితభాషి అయిన ప్రసాద్ అధ్యక్షుడుకావటం గమనించదగ్గ అంశం. అనవసరంగా వివాదాల్లోకి దిగే వ్యక్తి కాదాయన. నిర్మాతలకు, సెన్సారు బోర్డుకు మధ్య వారధిగా ఆయన వ్యవహరించగలరు. పైగా ఆయన సెన్సారుబోర్డు సభ్యుడు కూడా. నిర్మాతలు సెన్సారుబోర్డు

—తరువాయి 11 వ పేజీలో



నటనలో నాగేశ్వరరావు, జయసుధ ఇద్దరూ సమఉజ్జీలే. గోపాలకృష్ణుడులో ఎట్లా పోటీపడ్తున్నారో చూడండి!

కథ పాతదైనా కథనం బాగుంది

గోపాలకృష్ణుడు

అక్కినేని అదృష్టశాలకుడు; ఆయన చిత్రాలెన్ని దెబ్బతిన్నా, విజయవంతమైన ఏ ఒక్కచిత్రమో ఆయన స్థానాన్ని పదిలపరుస్తూ వుంటుంది; అభిమానులకు సంతృప్తి కల్గిస్తుంటుంది. నాగేశ్వరరావు పురిష్టను ఇట్లా పెంచిన చిత్రం గోపాలకృష్ణుడు.

అమ్మ ఒడి చల్లదనం ఎరగని గోపాలకృష్ణ, ప్రియురాలి కౌగిలి వెచ్చదనానికి దాసుడైపోతాడు రోజా కొక్క [illegible] గోపాలకృష్ణ [illegible] గోపాలకృష్ణుడి [illegible] తండ్రి ప్రోత్సాహంతో [illegible] గోపాలకృష్ణుని [illegible]

—తరువాయి 11 పేజీలో

ప్రశ్నలు - జవాబులు

కె. ప్రసాద్ నెల్లూరు

మశీల పాటపాడిన మొదటి చిత్రం?

• 'కన్నతల్లి'

బి. సి రత్నం నెల్లూరు

మీరు కన్పించడం లేదేం?

• నటిస్తే నేకదా చిత్రాలు వచ్చేది!

ఎస్. మురళీకృష్ణారెడ్డి పూటుకూరు

సత్యజిత్ రే ఏదైనా తెలుగు చిత్రానికి దర్శకత్వం వహించాడా?

• లేదు.

ఎ. ఏడుకొండలు తమ్మినపట్నం

జాతీయ అవార్డు పొందిన తొలి తెలుగు చిత్రం?

> **ప్రశ్నలు**
>
> ఈ క్రింది చిరునామాకు పంపండి
>
> Kolanu BramhanandaRao
> 20, Doraiswami Gramani Street,
> MADRAS-600026.

• 1954 సంవత్సరంలో వాహినీవారి 'పెద్దమనుషులు' చిత్రానికి రజిత పతకం వచ్చింది. అదే సంవత్సరంలో 'తోడుదొంగలు'కు మెరిట్ సర్టిఫికేట్ వచ్చింది

సి. కోటేశ్వరరెడ్డి గూడూరు

ఎస్. పి బాలసుబ్రహ్మణ్యానికి జాతీయ అవార్డు వచ్చింది శంకరాభరణంద్వారా కాదా?

• హిందీ చిత్రం 'ఏక్‌దూజేకేలియే'లో పాడినందుకు వచ్చింది!

పి. ప్రసన్న నెల్లూరు

జయమాలిని కారులో పోతున్నప్పుడు కూడా ఆమె తమ్ముడు, ఆమె పక్క పక్కనే వుంటాయట, నిజమేనా?

• అమ్మతో వెళ్ళటం నాకు తెలుసు! అంతే!

పి. రవీంద్ర నెల్లూరు

కొత్త తారలకు, కట్టా సుబ్బారావు వారి ఇంట్లో శిక్షణ నిస్తారట, నిజమా?

• అబద్ధం, అలాంటిదెవరూ సొంత యింట్లో పెట్టుకోరు!

కె. అరుణ దువ్వూరివారిపాలెం

ప్రముఖ దర్శకురాలు విజయనిర్మలకు అసలు దర్శకత్వమే తెలియదని నేనంటాను!

• ఓహో అంటే మీరు "ప్రముఖ దర్శకురాలు" అంటూనే ఈ మాటంటారేమిటి?

16 సంవత్సరాల ప్రగతిపథంలో!
ఉత్తమ శిక్షణకు-అత్యుత్తమ ఫలితాలకు!!

P.T. COLLEGE

పెద్దబజారు, నెల్లూరు-ఫోన్ : 5567
S.S.C; MATRIC: INTER (Junior & Senior) B.A., B. Com., B. Sc; క్లాసులకు మరియు ఏ విద్యార్హత లేకుండా B. A., B. Com., (ఆంధ్ర యూనివర్శిటీ) Entrance Classes
7—7—1982 నుండి క్లాసులు ప్రారంభం.
ప్రిన్సిపాల్ : జె. ప్రసాద్ M.A.

అన్ని స్కూళ్ళ యూనిఫారం వస్త్రములకు
(కాటన్, టెర్రికాటన్‌లలో)



మోడరన్ స్టోర్స్
ట్రంక్‌రోడ్డు, నెల్లూరు.

డీజలుజీపు అమ్మబడును
DIESEL JEEP FOR SALE

మెటాడర్ ఇంజను బిగించి మంచి కండిషన్‌లో వున్న లాంగ్‌చేసిస్ జీపు అమ్మబడును

వివరాలకు: డి. దయాకర్‌రెడ్డి,
16/2694, రామలింగాపురం (మమత నర్సింగ్ హోమ్ దగ్గర)
నెల్లూరు :: ఫోన్: 4901

చంద్ర చూర్ణము

కడుపులో GAS ఎక్కువగా చేరుట వలన కలుగు ఉబ్బరము, పొట్టలో నొప్పి, గుండెమీద వత్తిడి, మలబద్ధకము, ఆకలి మందగించుట వంటి గ్యాస్ట్రిక్ వ్యాధులకు ఉత్తమ ఆయుర్వేద చికిత్స

130 గ్రా. (10 రోజులకు) పాకెట్ రూ 8/-
(పోస్టు ద్వారా రూ 12-75)

400 గ్రా. (30 రోజులకు) పాకెట్ రూ. 21/-
(పోస్టు ద్వారా రూ 27-75)

డిస్ట్రిబ్యూటర్లు :
శ్రీరాం ఏజన్సీస్
జనతాపేట, కావలి

కావలిలోని అన్ని మందులషాపులలో దొరకును.

ఉచిత విద్యార్థి వేతనములు

శ్రీ పారంపాటి వీరన్నాగారి విశ్వబ్రాహ్మణ విద్యానిధి
15/17, విద్యాభవనము, [illegible]
నెల్లూరు - 3

ఈ విద్యానిధినుండి ఉచిత విద్యార్థివేతనముకోరు కాలేజీలలో చదువుచుండు నెల్లూరుజిల్లాలోని విశ్వబ్రాహ్మణ విద్యార్థులు [illegible] దరఖాస్తు ఫారములు తెప్పించుకొని పూర్తిచేసి 31-8-82 [illegible] పైఅడ్రసుకు చేర్చగోరుచున్నాము.

కావలి డి॥ ము॥ కోర్టులో
O. S. No. 15/80

పులిగుండ్ల సుబ్బయ్య — వాది
పొత్తూరు శ్రీదేవమ్మ — ప్రతివాది

Notification by Receiver

కావలి తాలూకా ముంగమూరు గ్రామ కాపురస్థుడు లేట్ వెన్నారెడ్డి బలరామిరెడ్డిగారి తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తులు కావలి డిస్ట్రిక్ట్ మున్సిఫ్ కోర్టు ఆవరణములో 25-7-82 తేదిన మధ్యాహ్నం 3 గం.కు రిసీవరుచే బహిరంగ యాలము జరుపబడును. పాట షరతులు పాట కాలములో తెలుపబడును అని తెల్పుచున్నది.

1. నెల్లూరు డి॥ డి॥ కావలి సబ్ డిస్ట్రిక్టు ముంగమూరు గ్రామం మాగాణి భూమి పట్టా 314

సర్వే నెం.	య. సెంట్లు
274/2ఎ	0-08
275/2	0-03
275/2-2	0-07
309	5-24
310	1-65
	య 7-07ట్లు

మాగాణి భూమి అందలి నాపాలి వృక్షములు మామూలు పారుదలతో.

2. డిటో గ్రామం మెట్ట పట్టా 196

సర్వే నెం.	యం. సెంట్లు
312/1ఎ	2-20
515/2-బి2	0-11
607/బి	6-86
612	2-55
617/ఎ	0-40
	(out of 54 సెంట్లు)
610	2-08
609/2	1-08
482	2-76
	య. 18-04ట్లు

3. నెల్లూరు డి॥ డి॥ కావలి సబ్ డి. ముంగమూరు గ్రామపంచాయితీలో 3వ వార్డులో తూ॥ 92 అడుగులు ద॥ 85 అడుగులు ప॥ 92 అడుగులు ఉ॥ 92 అడుగులు కొలతలుగల 110 అంకణములు 45 వ. అడుగులలో కట్టబడియుండు Asst. No 294 D. No. 24 గల Madras Terrace మిద్దె యిల్లు

44 అ x 20 అ 880 చ.అ
23 అ x 15 అ 345 చ.అ
11 అ x 9 అ 99 చ.అ
19 అ x 12 అ 228చ.అ.

పెంకు యిండ్లు 12 అx9 అ108చ అ. 19 అx6 అ 114చ.అ.యిర్లో తలుపులు ద్వారబంధములు House Estimate at Rs. 17340/-by Panchayat of ముంగమూరు.

హద్దులు తూ॥ రాజవీధి ద॥ బుర్రా నారాయణరెడ్డి స్థలంలో కట్టబడిన లేట్ వెన్నారెడ్డి బలరామరెడ్డిగారి ప్రహరిగోడ ప॥ సర్వే నెం. 515/2 ఉ॥ వెన్నారెడ్డి వెంకటరమణారెడ్డి గారికి లేట్ వెన్నారెడ్డి బలరామిరెడ్డిగారి యింటికి మధ్యయున్న కాయింటు యింటిగోడ కొంత వరకు వెన్నారెడ్డిగారి వెంకటరమణారెడ్డి కొస్థలం కొంతవరకు

సదరు హద్దులలోని పైకొలతలుగల స్థలములో కట్టబడిన పైకొలతలుగల మిద్దె యిల్లు, పెంకు యిల్లు, తలుపులు ద్వారబంధములు యాలం జరుపబడును

—దర్శి శ్రీనివాసమూర్తి
అడ్వొకేటు అండ్ రిసీవరు

జమీన్ రైతు చందా
సంవత్సరం చందా రు. 40-00
6 నెలలకు రు. 20-00

రామిరెడ్డి ఎన్నిక

(3 వ పేజి తరువాయి)

243 వచ్చి, మొత్తం 1943 అయ్యాయి. సత్యనారాయణరాజుకు 141- మొత్తం 1048; లక్ష్మణరావుకు 68- మొత్తం 849 అయ్యాయి.

తర్వాత ఆరవలెక్కింపులో లక్ష్మణరావు నిష్క్రమించారు. ఆయన రెండవ ఓట్లు రామిరెడ్డికి 284(మొత్తం 2569) వేణుగోపాలరెడ్డికి 176 (2119), సత్యనారాయణరాజుకు 141 (1048) వచ్చాయి. ఏడవలెక్కింపులో సత్యనారాయణరాజు ఎగిరిపోయారు. ఆయన వి 374 రెండవఓట్లుకలసి రామిరెడ్డికి 2943, వేణుగోపాలరెడ్డికి 303 వచ్చి 2422 అయ్యాయి. ఆఖరులెక్కింపులో వేణుగోపాలరెడ్డి రెండవఓట్లు 1265 కలిపి, రామిరెడ్డి 4208 ఓట్లుపొందారు; 501 ఓట్ల మెజారిటీతో విజయుడైనారు.

సంస్థాపరమైన మద్దతు లేకుంటే, ఉపాధ్యాయ ఎన్నికలలో గట్టెక్కడం కష్టమని ఈ ఓటింగు సరళి ఋజువు చేస్తున్నది.

రామిరెడ్డికి వ్యక్తిగత అనుకూలతలు కలవే, సంస్థపరమైన అండదండలే విజయం తెచ్చిపెట్టాయి. ఉపాధ్యాయ సంఘాలలో యు టి ఎఫ్. చాలా పటిష్టమైనది. ఉపాధ్యాయులలో పలుకుబడి వుంది; సంఘంమీద గురి, విశ్వాసంకల్గిన కార్యకర్తలున్నారు. అన్నిటినిమించి ఐక్యత వుంది, రాజకీయాల నుంచి ప్రాతినిధ్య వదవగల్గిన ఐక్యత వుంది అందువల్లనే 1976 ఎన్నికలలోకూడా, సింగరాజు రామకృష్ణయ్యగారి కంచుకోటను బ్రద్దలుచేసి మాధవరావు గెలవగలిగారు; ఆ బలమే ఇప్పుడు రామిరెడ్డిని గెలిపించింది. రామిరెడ్డి ఈ జిల్లావాడు కాకపోయినా, జిల్లాలోని ఉపాధ్యాయులకు పరిచితుడే. ఉపాధ్యాయ ఉద్యమాలలో పాల్గొన్న వ్యక్తి. వ్యక్తిత్వం, మంచితనం కల్గినవాడు. ఆయనకు ఉపాధ్యాయుల సమస్యలు బాగాతెలుసు. వాటి కోసం పోరాటం జరపగలశక్తి, పొరవవున్నాయి.

పోతే, ఈ ఎన్నికతో సింగరాజు రామకృష్ణయ్యగారికి, ఆయన టీచర్ల ఫెడరేషన్‌కు ఉపాధ్యాయులలో వున్న పట్టు ఈ ఎన్నికలో పూర్తిగా సడలిపోయింది. ఆయన కొరికి బలపరికట్టుకొని తిరిగినా, వారి అభ్యర్థి లక్ష్మణరావు మూడవస్థానానికికూడా చేరుకోలేకపోయాడు. భారతీయ జనతాపార్టీకికూడా టీచర్లలో పలుకుబడిలేదని, సత్యనారాయణరాజు ఓటమి చెపుతూంది.

మరీ చెప్పుకోదగిన విషయం - నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి జోక్యరిగేట్లుతిరిగినా ముష్టి మూడువందల ఓట్లుకూడా తెచ్చుకోలేకపోయాడు కె.వి. రమణారెడ్డి

ఉపాధ్యాయులు మేలు!

ఉపాధ్యాయస్థానంలో 6312 ఓట్లు పోలైతే అందులో చెల్లకుండా పోయినవి 85 మాత్రమే అంటే మామూలు పట్టభద్రులకంటే ఉపాధ్యాయులు ఎంతో మేలన్నమాట. కాని ఒకరికి బోధించే ఉపాధ్యాయులు ఒక్కరైనా పొరపాటుగా ఓటుచేయడం అన్యాయంగదా!

కుమార్ ప్రింటర్స్
సుబేదారుపేట-నెల్లూరు
ఆటో సినీ రీల్ టికెట్లకు
టపూ బస్ టికెట్లకు
డ్రామా నోటీసులకు
రబ్బరు స్టాంపులకు
అన్నిరకముల ప్రింటింగ్ పనులకు
A. RAJAGOPAL
AUTO CINE REEL TICKETS
MACHINE MANUFACTURER

అమ్మకము

నెల్లూరు, ముత్తుకూరురోడ్డు 4వ మైలులోపు 4 ఎకరములు మంచి మాగాణి భూమి సిటవనతిగలదు, కావలసినవారు మా అడ్రసునకు సంప్రదించవచ్చును.

వి. రామారావు
16/448 అత్తితోట అగ్రహారం,
ట్రంకురోడ్డు, నెల్లూరు.

WANTED

MINE FOREMAN WITH FOREMAN CERTIFICATE AND WITH FIELD EXPERIENCE IMMEDIATELY

M/S C.V.C. MINING CO.
GUDUR

టెండర్లు

ఓజిలి రక్షిత మంచినీటి పథకము యొక్క మోటారుకు అమర్చిన వాటర్ పంపు Wasp, Egect pump (2½"x2½")కు యింపెల్లర్, పొప్పు బుష్ వగైరా పరికరములు అమర్చి రిపేరుచేయుటకు తేది 15-7-82 లోగా సీల్డు కొటేషన్లు కోరబడుచున్నవి.

వి. ఇందిర
సర్పంచ్
ఓజిలి గ్రామపంచాయితి
నాయుడుపేట, వి. ఎస్.

జనవాణి

(3 వ పేజి తరువాయి)

గనిమలమీద స్త్రీలు: పిల్లలు పోషడం ఎంత అవస్థో ఆలోచించండి. అదీగాక వరిచిరావడంవల్ల అది పిల్లలకు రక్షణ కొరవవుతున్నది.

వావిలేటిపాడుకు బ్రాంచిరోడ్డు వుంది. టపూ బస్సు ఒకదాన్ని ఎందుకు పొడిగించకూడదు? కలెక్టరు కుమారి సుజాతారావు ఈ పుణ్యం కట్టుకోవాలి.

— జి. శ్రీనివాసులురెడ్డి
వావిలేటిపాడు

పంచాంగం

మిధునాషాఢమాసం

జూలై 16 తేది వరకు మిథునాషాఢమాసము.

దక్షిణాయన పుణ్యకాలం

జూలై 16 వ తేది పగలు 12 గంటలకు దక్షిణాయన పుణ్యకాలం ప్రవేశం

పునర్వసుకార్తె

జూలై 20 వ తేది మధ్యాహ్నం 2-38 గంటల వరకు పునర్వసుకార్తె వుండును.

జూలై నెల తిథులు

10 శని చవితి సా. 5-32 గం. వ.
11 ఆది పంచమి సా. 5-53 గం. వ.
12 సోమ షష్ఠి సా. 5-41 గం. వ.
13 మంగళ సప్తమి సా. 4-53 గం.వ
14 బుధ అష్టమి మ. 3-39 గం వ.
15 గురు నవమి మ 2-25 గం. వ.
16 శుక్ర దశమి మ. 12-36 గం వ

—విస్సాగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

ఇండ్ల ప్లాట్లు అమ్మకం

నెల్లూరు లక్ష్మీపురం మొదటి మెయిన్ రోడ్డు సివిల్ సప్లయిస్ ఆఫీసు ప్రక్కన దక్షిణపు ముఖము గలిగిన 55 అంకణముల ఖాళీస్థలం అమ్మబడును.

వివరాలకు :
మూనె సాయినాథ్
ఫోను : 5148

అశోక రియల్ ఎస్టేట్ ఏజన్సీస్
(ఇండ్లు, ఇండ్లప్లాట్లు, భూముల వ్యాపారులు)
అశోక్ బిల్డింగ్స్ - ట్రంకురోడ్ - నెల్లూరు
ఫోను : 4621, 4622, 4623, 3405

మా ఇండ్లప్లాట్లు స్కీము వాల్గవ డ్రా 7-7-82 ఉదయం 10 గంటలకు S. V. శర్మ అడ్వొకేటు గారిచే జరుపబడినది. టికెట్టు నెం. 4, శ్రీ వి. బుజగేంద్రరావు, (గూడూరు,) గారికి 70వ ప్లాటు వచ్చినది.

జ్ఞానోదయ మహిళా జూనియర్ కళాశాల
వెంకటగిరి

1982 సంవత్సరం ఏప్రెల్ నెలలోజరిగిన ఇంటర్‌మీడియట్ మొదటిసంవత్సరంపరీక్షలలో మాకాలేజీనూటికినూరు(100%) మంది విద్యార్థినులు ఉత్తీర్ణులైరి.

ఈసంవత్సరం ఇంటర్‌మీడియట్ మొదటిసంవత్సరం, రెండవ సంవత్సరం క్లాసులలో చేరదలచుకొన్న విద్యార్థినులు ఈక్రింది గ్రూప్‌లకు దరఖాస్తుఫారములు ఇవ్వబడును.

C. E. C., H. E. C., C. E. T.
H. E. T., M. P. C., Bi P. C.

దరఖాస్తుఫారములు చేరవలసిన ఆఖరుతేది: 22-7-82

హాస్టల్ వసతి కలదు.

—కరెస్పాండెంట్

నెల్లూరుజిల్లా సూళ్ళూరుపేట గ్రామములో వేంచేసియున్న
శ్రీ చంగాళమ్మ పరమేశ్వరీ దేవస్థానమునకు
కుంభాభిషేకము మరియు కట్టుబడుల పనులకు

— విరాళములు యిచ్చిన దాతల వివరములు —

రశీదు నెం.	తేది	విరాళములు యిచ్చిన దాతలు	విరాళములు క్రింద యిచ్చిన మొత్తం
905	12-10-81	వరల్డు వైడ్ ఎక్స్‌పోర్టర్సు మద్రాసు రు.	2000/-
906	21-10-81	సి. బలరామయ్య శ్రీ సాయిరాం హేండ్‌లూమ్స్ మద్రాసు	50/-
907	21-10-81	భారత్ ట్రేడర్స్ టి రామదాస్ మద్రాసు	10001/-
908	21-10-81	జ్ఞానోదయా హేండ్‌లూమ్స్ ఎక్స్‌పోర్టర్సు జె. వీరాస్వామి	10001/-
909	24-10-81	బాలాజీ ట్రేడర్స్ మద్రాసు	501/-
910	5-11-81	డాక్టరు జె. వి. రమణారావు హైదరాబాద్	101/-
911	10-11-81	బాలా హేండ్‌లూమ్స్ ఎక్స్‌పోర్టర్సు మద్రాసు	5116/-
912	12-11-81	పి. కోదండరామిరెడ్డి బుచ్చిరెడ్డిపాలెం	300/-
913	1-12-81	కొండెల భరత్‌కుమార్ మద్రాసు	1116/-
915	11-12-81	మక్కెం గోపాలకృష్ణయ్య మద్రాసు	50/-
916	13-12-81	పి. సుందరం మచిలీపట్నం	51/-
917	2- 1-82	జె గోపాల్ కాళహస్తి	25/-
918	16- 2-82	యల్. వెంకటస్వామి మద్రాసు	501/-
		మొత్తం	29813/-

కుంభాభిషేకంకు అయిన ఖర్చులన్నీ శ్రీ కె. కణ్ణన్, మద్రాసు గారు భరించి స్వయముగా జరిపించారు.

ఆర్. ముత్యాలరావు
కార్యనిర్వహణాధికారి

ఇంటర్ విద్యార్థుల గోడు

(4వ పేజీ తరువాయి)

సెక్షన్‌కు 80 మందిని మాత్రమే చేర్చుకోవాలన్నారు. అవిధంగా జవహర్ భారతిలోని ఆరు ఎమ్‌ఇసి సెక్షన్లలో 480 మంది. ఎ. సి. ఎం. జూనియర్ కాలేజీలోని రెండు సెక్షన్లలో 160 మందికి - మొత్తం 640 మందికి అవ కాశం వుంటుంది అందులో వాళ్ళలోకల్ 15 శాతం సీట్లు. మేనేజిమెంటు కోటా 10 శాతం పోగా. ఇక తాలూకాకు మిగి లేది 480 సీట్లు మాత్రమే. దరఖాస్తులు ఇంతకు మూడింతలైనా రావచ్చునని అంటున్నారు.

ఇటీవల విద్యామంత్రి శ్రీ కేశవరావు కావలి వచ్చినప్పుడు ఆయనకీ విషయ మంతా పూసగుచ్చినట్లు చెప్పడం జరిగింది కానీ ఫలితం మాత్రం శూన్యం. టౌన్‌లో ఆందోళన హెచ్చింది. టౌన్‌లోని ప్రతి పక్ష ప్రతినిధులు విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు, ట్రేడ్ యూనియన్లు వగైరా సంస్థలతో కలిసి ఒక కార్యాచరణ సంఘం ఏర్పాటుచేశారు; ఆ సంఘ ఆధ్వర్యాన 7 తేది నిరసన ప్రదర్శన జరపాలని, ప్రభుత్వంవద్దకు రాయబారం వెళ్ళాలని తీర్మానించారు. సమస్య అప్ప టికీ పరిష్కారంకాకపోతే, రెండో వారంలో బంద్ కూడా నిర్వహించాలని నిశ్చయించారు.

పైకి ప్రభుత్వం ఎంత ఉదారంగా ఉచిత విద్యను ప్రవేశ పెట్టిందా అని పిస్తుంది; కాని దాని అసలు రూపం యింత వికారంగా, విద్యార్థుల భవిష్య త్తును భంగపరిచే విధంగా వుంటుందని ఎవరూ ఊహించలేదు. ఒక చేతితో సహా యం చేసినట్లే, మరొక చేతితో పొట్ట కొట్టడంగా దీన్ని కావలి పౌరులు భావిస్తున్నారు. ఉచిత విద్య లేకపోయినా పర్వా లేదు; మాకు విద్యావకాశాలు కల్పించండి; కనీసం ఉన్న అవకాశాలనైనా కత్తిరించ కుండా దయ పెట్టండని కావలి పౌరులు అడుగుతున్నారు. ఆ మూడు సెక్షన్లకు ప్రభుత్వంగ్రాంటుయిస్తేఏవిక్కూవుండదు. ఏ ఆందోళనావుండదు. కానీ గోటితోపోయే దాన్ని గొడ్డలిదాకా తెచ్చుకోవడం ఘనత వహించిన ప్రభుత్వానికి బహు ముచ్చట గదా!

గూడూరు కాలనీ

(5 వ పేజీ తరువాయి)

కల్గుతుంది; కాలనీవాసులు షెడ్ ధనం కట్టడానికిముందు కొస్తారు ముందు కాలనీ లోని గుంటలు మిట్టలు సరిచేయించాలి; మంజూరుచేసిన 12 కొళాయిలు వేయిం చాలి; బడిపని పూర్తిచేయించాలి: రోడ్లు వగైరాల్లోజరిగిన దురాక్రమణలను తొల గించి. కాలనీస్థలాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకోవాలి. కాలనీ పూర్తి కావడానికి ఆరు లక్షలు మంజూరు చేయాలి.

ఇదంతా జరిగేదెప్పటికి? ఇవన్నీ పూర్తి అయ్యేదెప్పటికి? వాటిని పేదలకు యిచ్చే దెప్పుడు? హరిజనగిరిజన బలహీనవర్గాల బ్రతుకుల్లో యింత వెలుగు ప్రసాదించే దెప్పుడు? వాళ్ళ ముఖాలలో యింత చిరు నవ్వు వెలిగేదెప్పుడు? ఎప్పుడు..ఎప్పుడు ఎప్పుడు....???

సినిమా

(9 వ పేజీ తరువాయి)

వారితో ఘర్షణపడాల్సిన అవసరంలేదని, సాంఘిక బాధ్యతల్నికూడా నిర్మాతలు విస్మరించరాదని, చలనచిత్రాల్లో అనవ సరమైన సెక్సు, హింసాత్మక దృశ్యాలను చొప్పించరాదని ఆయన ఛేంబర్ అధ్య క్షుడు కాగానే చెప్పారు. సెన్సారుబోర్డులో కేవలం సినిమారంగానికి సంబంధించిన వారే కాక, సాంఘిక సేవాసంస్థల ప్రతి నిధులు కూడా వుండవచ్చునని, అందరూ సినిమారంగంవారేవుంటే అది సినిమావారి బోర్డుమాత్రమే అవుతుందని ప్రసాద్ అన్నారు.

ఛేంబర్ అధ్యక్షుడుగా ఆయన మొదట చేపట్టినపని 'దొంగ్రిలిఫుల్' సెన్సారు విష యం. దీన్నిగురించివివరించేందుకు ఆయన ఢిల్లీవెళ్లారు.

ఎం. ఎస్. రెడ్డి

తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్సు కౌన్సిల్ అధ్యక్షుడుగా ఈ సంవత్సరంకూడా ఎం. ఎస్. రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఉపాధ్యక్షుడిగా శ్రీ ..., ... సాధారణ కార్య దర్శులుగా, ఎం. గాలయ్య కోశాధికారిగా ఎన్నికైనారు.

సెక్సు, హింస- కేంద్రం సూచన

చలనచిత్రాలలో సెక్సు, హింసాత్మక దృశ్యాలను అనుమతించకుండా సెన్సారు వారు ఆదేశసూత్రాలను నిశితంగా అనుస రించాలని కేంద్రసమాచారశాఖ సెన్సారు బోర్డును ఆదేశించింది.

సెన్సారువారు కట్‌చేసిన భాగాలను నిర్మాతలు తిరిగి కలుపుతున్న కాపీలలో ఉంటున్నాయని, వాటిని అరికట్టవలసిన విధి రాష్ట్రప్రభుత్వాలపైన ఉన్నదని కూడా కేంద్రం హెచ్చరించింది. ఈవిష యాలన్నిటిగురించి రాష్ట్రాల సమాచార శాఖ చర్చిస్తుంది.

గోపాలకృష్ణుడు

(9 వ పేజీ తరువాయి)


ఆ వలలోనే అతనిని బంధించివేస్తుంది. తన అనురాగం పంచి, దాసుడ్ని చేసు కొంటుంది.

ఈలోగా సుజాతకు లివర్‌క్యాన్సర్ రావడం, ఆ సమయంలోనే గోపాలకృష్ణ మోహానికిలలై. అనాధగా మిగిలిన రాధ విచిత్రంగా అతనిఇంటికే చేరడం, సుజాత చచ్చిపోతూపోతూ రాధా, కృష్ణులను కల పడం ఈ కథకు కల్పించిన ముగింపు

కథ సాదాగాకాదు, చప్పగా కూడా వుంది, పైగా ఎంతో పాతది, ఐనా ఎ. కోదండరామిరెడ్డి దర్శకత్వ నిపుణత వల్ల, కథనంలో ప్రదర్శించిన నేర్పువల్ల చిత్రం చూడదానికిపోయిగావుంది. గోపాల కృష్ణుని గోపికలవేట, అతని ఐశ్వర్యం చాలాచక్కగా చిత్రీకరించాడు దర్శకుడు.

ప్రేమనగర్‌లో నిర్మించగల నటుడు, నాగేశ్వరరావు. ఆయనకు గోపాల కృష్ణుడిగా నటించడమంటే, కొట్టినపిండి వంత సులువు! అమ్మాయిల కొంగుపట్టు కొని తిరిగే డబ్బున్న అబ్బాయిగా నాగే శ్వరరావు నటనను ప్రత్యేకంగా చెప్పు కోవడం అనవసరమేకాని, ఈ చిత్రంలో గోపాలకృష్ణుడి తండ్రిగాకూడా ఆయన చేసిన ద్విపాత్రాభినయం అద్భుతం! గంభీ రత, నిర్మలత్వం, మమత, మానవత్వాలు మూర్తీభవించిన ఆ పాత్రకు నాగేశ్వర రావు చక్కగా అతికిపోయాడు.

వాణిశ్రీ తర్వాత జయసుధకే పరి శ్రమలో, 'నటి'గా గుర్తింపు వచ్చింది. నటనను కాచి, వడబోసిన ఆమెకు సుజాత పాత్ర చాలచిన్నదే. జయసుధ నటనను హర్షించని ప్రేక్షకుడులేడు; రాధగా రాధిక చెక్కబొమ్మలావుంది. హాస్యం, అల్లు రామలింగయ్యను 'పింప్' చేశారు; అయినా రాణించాడు. చక్రవర్తి సంగీ తంలో మధురిమలేదు; చెవులు చిల్లులు పడే రొదతప్ప! పాటలు జాస్తి; కాని నోట్లో నానగలిగేవి నాస్తి! -ప్రసాద్



కృతజ్ఞతలు

తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి తమ అమూల్యమైన ఓట్లు యిచ్చి గెలిపించిన ఓటరు మహాశయులకు అహోరాత్రులు కృషిచేసి సహాయంచేసిన అభిమానులు, ఉద్యమ కార్యకర్తలకు, మద్దతునిచ్చిన రాజకీయపార్టీలకు, సోదర ఉపాధ్యాయ సంఘాలకు, శాసనమండలి సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకొనుచున్నాను.

డి. రామిరెడ్డి B.A., B.Ed.,
అధ్యక్షులు
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో
O. S. No. 663 of 1981

సిండికేటు బ్యాంకు దర్గామిట్ట నెల్లూరు -వాది

1. బి. శ్రీనివాసులురెడ్డి
2. సి. తిరుపతిరెడ్డి -ప్రతివాదులు
2. తిరుపతిరెడ్డి (వెంకటరెడ్డి కుమారుడు) సముద్యత ఫైనాన్సు కార్పొరేషన్ నెల్లూరు.

పై నెంబరు దావాలో 2వ ప్రతివాదికి నోటీసు నిమిత్తం 17-7-1982 తేదికి వాయిదా వేయబడియున్నది ఆరోజు ఉదయం 10-30 గంటలకు 2వ ప్రతి వాది పై కోర్టువారి ఎదుట హాజరయి ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనంతట ఎక్సుపార్టీగా తీర్మానము చేయ బడునని తెలపడమయినది.

-వ్యాపతి పాండురంగారావు
వాది అడ్వొకేటు

ఇల్లు బాడుగకు

నెల్లూరు, స్టోన్‌హౌస్‌పేట కూరగాయల మార్కెట్టు సమీపమున (అప్ప లాంబికేమువారి బిల్డింగ్) 3 అంతస్తుల మేడ బాడుగకు ఇవ్వబడును. బ్యాంకు లకుగాని, ఆసుపత్రి కిగాని, గోడౌ లకుగాని, స్కూళ్ళకుగాని అనువైన ప్రదే శము. వివరములకు:

మూగల హజరతయ్య
లేవాలవారిసందు, నెల్లూరు-524 002.

విలేఖరులు కావాలి!

"మంచీచెడు" పక్షపత్రికకు వార్తలు పంపడానికి తాలూకా కేంద్రాలలో, గ్రామప్రాంతాలలో యువవిలేఖరులు కావాలి. ఆసక్తి గలవారు సంప్రదించండి.

డి. వసంతమాధవరావు
సంపాదకుడు
మంచీచెడు
మోహన్ ప్రింటింగ్ ప్రెస్
ఆచారివీధి - నెల్లూరు

అడిషనల్ మోటారు ఏక్సిడెంట్సు క్లయింట్సు ట్రిబ్యునల్ (డిస్ట్రిక్ట్‌జడ్జి) నెల్లూరు

ఓ. పి. నం. 337/81

ఇందూరు లింగయ్య -క్లయిమెంటు

And

1) ఎం రామాయమ్మ వగైరాలు -రెస్పాండెంట్లు

To

3) నవ్యాంధ్ర రోడ్ ట్రాన్స్‌పోర్ట్, రెప్రజెంటెడ్ బై యిట్సు మేనేజర్, నాయుడుపేట టౌన్, తాలూకా నెల్లూరు జిల్లా

ఈ నంబరున (క్లయిమెంటు) నష్ట పరిహారమునకుగాను నీ మీద దావా దాఖలు చేసుకునియున్నాడు. సదరు దావా అర్జీ నీకు నోటీసునిమిత్తము 17-7-82 తేదికి వాయిదా వేసియున్నారు. ఇందులో నీకు ఆక్షేపణలుఉన్నయెడల పైవాయిదా నాడు ఉదయం 10 గంటలకు నీవు ఈ కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని కూడా ఇందు మూలముగా తెలుపడమైనది.

సి. మాలకొండయ్య
6-7-82 క్లయిమెంటు అడ్వకేటు

నెల్లూరు ప్రి॥ డి॥ ము॥ కోర్టులో
ఆర్.సి.సి. నెం. 51/81

1. గురుదేవి చలపతి
2 గంగపట్నం జయలక్ష్మి -పిటిషనర్లు
1. నమ్మెట వెంకటేశ్వరరావు
2. వడ్డె నాగేశ్వరరావు -రెస్పాండెంట్లు
1, నమ్మెట వెంకటేశ్వరరావు S/o. వెంకయ్య మొవ్వపాలెం, దివి తాలూకా, కృష్ణాజిల్లా

- అనేవారికి నోటీసు -

పై నెం.లకు పిటిషనర్లు పిటిషన్ పెద్దూలు దాఖలా కొట్టును కొరకేయ మని కోరుచు పిటిషను దాఖలుచేసి యుండెటందున యీ విషయమై మీకు గల ఆక్షేపణలు 30-7-82 తేది పగలు 10 గం.కు పై కోర్టువారి ఎదుట ఇద్దువ గాని, వకీలు ద్వారాగాని హాజరై తెలుపు కొనవలసింది లేనియెడల మీ పరోక్ష మందు విచారించబడును.

-కె. వి. సుబ్బారావు
పిటిషనర్ల తరపు అడ్వొకేటు



అమ్మబడును

మంచికంటిపర్లలో వున్న రైసుమిల్ "దేవి సెల్లర్" అమ్మబడును

— వివరములకు —

బి. చెన్నారెడ్డి
విడవలూరు

వారసు నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా నా కక్షిదారుడు చేవర్తి నాగరాజారావు స్వర్గీయ చేవర్తి కమలమ్మగారి ఆస్తికి సర్వహక్కులుగలిగి వారసుడై యున్నాడు సదరు చేవర్తి కమ లమ్మ నాగరాజారావుకు నాయనమ్మ కావలె యును. చేవర్తి నాగరాజారావు సదరు కమలమ్మఆస్తికి తనే వారసుడని నెల్లూరు. తహసిల్‌దారువారికి పిటిషన్ పెట్టి వారసు సర్టిఫికేటు యివ్వమనికోరియున్నాడు సదరు వారసు సర్టిఫికేటు పై ఎవరికైన ఆక్షేప ణలు వున్నయెడల ఈ ప్రకటన వెలువ డిన 10 రోజులలో తమ ఆక్షేపణలు తెలుపుకొనవలయును.

కె. పద్మనాభయ్య, అడ్వకేటు
170, తిప్పరాజువారివీధి, నెల్లూరు-1

శ్రీ విద్యానదన్

2/140 నరసింగరావుపేట, గూడూరు

మేము నడుపుచున్న ఇంగ్లీషుమాధ్యమం స్కూలులోను, గురుకులంలోను పని చేయుటకు ఇంటర్, గ్రాడ్యుయేట్లు, పోస్టు గ్రాడ్యుయేట్లు కావలయును. అప్లికేషన్లు ఈ క్రిందివారికి పంపవలసినది.

ఎ. సరస్వతమ్మ
కరెస్పాండెంటు.

సాహిత్య శిరోమణి
సిహెచ్. తిరుమలాచార్యులు
ప్రిన్సిపాల్.

కోవూరు ప్రి. డి. ము. కోర్టులో
A. T. C. 5/82

మద్దుకూరి నారాయుడు -పిటిషనరు
పోగేటి రామాయమ్మ వగయిరాలు -రెస్పాండెంట్లు

ఈ నెంబరు పిటిషనులో 4, 5, రెస్పాండెంట్లు అయిన 4. సూరాబత్తుల వెంకటరమణ, 5; కందుల సుబ్బరామల Appearance నిమిత్తం 5-8-82 తేదికివాయిదావేసినారు. కావున 5-8-82 వ ఉదయం 11 గంటలకు సదరు కోర్టువారిఎదుట హాజరై ఆక్షేపణలున్న ఎడల తెలుపుకోవలెను.లేనియెడల ఎక్సు పార్టీకాగలరు.

-కె. వి. రమణరావు,
-కె. శేషగిరిరావు, అడ్వొకేట్లు

హైదరాబాదు లేఖ (మొదటిపేజీ తరువాయి)

గట్టెక్కి రాజధానిలో వాలారు. ఆయన అజ్ఞాతవాసం చెందరానివారుగున వెంకట్రామ్ తిరిగి మంత్రివర్గంలోకి తీసుకున్నారు. అంతేకాదు ఇటీవల, ఢిల్లీవెళ్ళి వచ్చిన నేటి తెలుగు హీరోని కామ వట్టిల్‌ చేసుకోవ్యానిని. ఒక ఎన్.టి.ఆర్. వెళ్ళకపోయారు రాష్ట్రాలలో ఏమిజరుగుతున్నదో లేదో తెలుసుకోలేని స్థితిలో కేంద్రంలేదు. సమాచార సేకరణకు కేంద్రానికి ఎన్నో మార్గాలున్నాయి. ఇటీవల ఢిల్లీవెళ్ళిన ఒక రాష్ట్రమంత్రితో సాక్షాత్తు శ్రీమతి ఇందిరాగాంధి ఇటువంటి అనుమానం వ్యక్తంచేశారంటే, వెంకట్రాం పట్ల కేంద్రనాయకత్వానికి ఎంత విశ్వాసముందో తెలుసుకోవచ్చు.

ఇక, ఇటీవల రాజధానికివచ్చిన విదేశాంగమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు వెంకట్రామ్‌పై వచ్చిన ఆరోపణలతో చెవులు హోరెత్తిపోయాయి. నాయకత్వం మార్పుచేయకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ (ఇ)కి తిప్పలు తప్పవని పలువురు ఆయనకు చెప్పారు. నాలుగు నెలలోనే నాయకత్వం మారాలనడం శ్రీ నరసింహారావుకు సహజంగానే ఆశ్చర్యం కలిగించింది. కేంద్రమంత్రులలో శ్రీ వెంకట్రామ్‌పై సానుభూతివున్న మంత్రి శ్రీ పి. వి. ఒక్క రే. శ్రీ శివశంకర్‌కు వెంకట్రామ్‌పై గొంతువరకు కోపంవుంది.

హేతుపార్టీ పెట్టే ఆలోచన చేయరని వెంకట్రామ్ ధీమాగా చెప్పగల్గారు. కాని పాపం, వెంటతిరగకముందే 'తెలుగుదేశం' అవతరించింది.

కాని వెంకట్రామ్ పెదవి విప్పలేదు; గట్టుమీదకూర్చొని చోద్యం చూస్తున్నారు. ఈవిషయం ఇదివరకే పలుసార్లు గమనించారు. కాని ఎవరూ పట్టించుకోలేదు.

గొర్రెపాటి కాలధర్మం

సుప్రసిద్ధ రచయిత, సుప్రసిద్ధ రచయితల జీవిత చరిత్రకారుడు, రైతు ఉద్యమకారుడు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య (83) 5వ తేది కన్నుమూశారు. ఆయన 'ఆమెరికా రైతు' అ పత్రికలో ముఖ్యులు. వారి మరణానికి మా సంతాపం తెలియజేస్తున్నాము.

ప్రకటన

నెల్లూరు జిల్లా యువజన మండలి మీటింగు 17-7-1982 శనివారం నెల్లూరు పొగతోట కె.వి.ఆర్. షెడ్‌లో సాయంకాలం 5 గం. జరుగును. అందరు రావలసినదిగా ప్రార్థన కె. వి. ఆర్. శేషారెడ్డిగారి ఆధ్వర్యమున జరుగును.

—: చర్చించు విషయములు :—

1. ప్రస్తుతం కంకమండి ఓవర్లు కిచ్చిన దాట్ల హైకోర్టు ఆర్డర్ గురించి
2. వర్షం పెరుగు నష్టమును వరిపంట ప్రభుత్వమునకు తెలుపుటకు.

1) D. Haranada Babu
2) G. Ramanaiah
3) G. Muni Reddy
4) G. Hanuman Reddy

పట్టభద్రుల ఓట్లు
(7 వ పేజీ తరువాయి)

చిత్తూరు	185	114
చిత్తూరు	161	115
చిత్తూరు	130	113
చిత్తూరు	116	55
బంగారంపాలెం	16	6
అరగొండ	47	8
ఐరాల	54	17
పలమనేరు	70	38
వి కోట	33	16
కుప్పం	97	82
పుంగనూరు	71	59
పెదపల్లి	29	16
సోమల	15	3
మదనపల్లి	134	59
మదనపల్లి	137	90
మదనపల్లి	96	81
తంబళ్ళపల్లి	37	7
ములకలచెరువు	22	19
వాయల్పాడు	101	42
గుర్రంకొండ	6	8
కలికి	33	7
పీలేరు	113	37
చిన్నగొట్టిగల్లు	48	16
పాకాల	117	22
పులిచర్ల	22	12
తిరుపతి	169	82
తిరుపతి	138	56
తిరుపతి	126	84
తిరుపతి	143	72
తిరుపతి	111	91
తిరుపతి	129	73
తిరుపతి	108	56
తిరుపతి	45	29
తిరుమల	16	25
మొత్తం	3796	3458

శుభాకాంక్షలు



తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గానికి జరిగిన ఎన్నికలలో అఖండవిజయం సాధించిన

శ్రీ వై. సి. రంగారెడ్డిగారికి

అహర్నిశలు కృషిచేసిన కార్యకర్తలకు పట్టభద్ర ఓటరు మహాశయులకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

గూడూరు సహకార గృహనిర్మాణ సంస్థ, గూడూరు

యం. వరదారెడ్డి అధ్యక్షులు	పి. వెంకటసుబ్బయ్య ఉపాధ్యక్షులు
బి. మాధవరావు డైరెక్టరు	కె.పి.ఎస్. ప్రసాద్‌రెడ్డి డైరెక్టరు
యస్.కె. సాబేద్ హుస్సేన్ డైరెక్టరు	

నెల్లూరు ముచ్చట్లు
(6 వ పేజీ తరువాయి)

అయిపోయిన తర్వాత, చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు, కాప త్రయపడి ప్రయోజనమేమిటి? పరిస్థితులతో రాజీపడటం తప్ప చేయగల్గిందేమిటి? ఎందుకీ అనవసరమైన పంతాలు, పట్టింపులు?

అధికారవర్గం

జాతీయ రహదార్ల ఇ. ఇ. గా నెల్లూరులో మూడేళ్ళు పూర్తిచేసిన శ్రీ పొణకా యుగంధర్ అనంతపురంకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సత్రెనపల్లి నుండి సి. బంగారురాజా నియమితులయ్యారు.

యుగంధర్‌సంగతి మీకు తెలుసుగదా- యమునికి కిపుడికి వెరవని ఆఫీసరు, ఇటువంటి నిరుపమానిని ఇంజనీర్లలో ఇంకెవరైనా వున్నారో లేరో మరి!

o o o

నెల్లూరు ఆర్-అండ్-బి ఇ.ఇ. శ్రీ ఎస్. జయశంకర్‌రెడ్డికృష్ణకు; భీమవరం నుండి కె రాజగోపాలరావు నెల్లూరుకు బదిలీ అయ్యారు.

జయశంకరరెడ్డి ఒక ఆఫీసరుగా కాకుండా అందరితో సరదాగా, ఎప్పుడూ నవ్వుతూవుండేవాడు.

622 కల్యాణాలు!

— మనమలకు కాదు, దేవుడికి! హిందూధర్మరక్షణ సంస్థ ఆధ్వర్యాన వెంకటేశ్వరకల్యాణమంటపంలో జరిగాయి. తిరుపతి వెంకటేశ్వరస్వామికల్యాణోత్సవ విగ్రహాలను తెప్పించి, 1 తేది నుంచి 8 తేదిదాకా వైభవంగా 'వెంకటేశ్వర సప్తాహం' జరిపించారు. ఉదయం నుంచి రాత్రిదాకా పూజలు పునస్కారాలు, కల్యాణాలు వగైరా కార్యక్రమాలతో మంటపం కిటకిటలాడింది. కల్యాణం ఉచితం; పట్టువస్త్రాదికాలకు రు 58 లు. ఆ లెక్కన ఎనిమిదిరోజుల్లో 622 పెళ్ళిళ్ళు జరిపించారు.

తగినంత ప్రచారంలేదుగాని; ఉంటే ఆరువందలేమి, ఆరువేలుజరిగుండేవి!

మరణం

డాక్టర్ రఘునాథసింగ్ (84) 7 తేదిన మరణించారు. రఘునాథసింగ్ వెంకటగిరి తరానికిచెందిన పాపులర్ డాక్టర్. వృద్ధాప్యంలోకూడా ఉత్సాహంగా రోటరీవంటి సేవాసంస్థల కార్యకలాపాల్లో పాల్గొన్న సేవాశీలి. ఆయనకు ఒకకుమారుడు- డాక్టర్ రామకృష్ణసింగ్, ఒక కుమార్తె వున్నారు.

నెల్లూరు బజారు

మొలగొలుకు పుట్టి 1 కి

9674	..	1350-00			
9672	..	1300-00	ఒం. ల5. 20	..	1200-00
సన్నాలు	..	1500-00	2503	..	1150-00



నూతన వధూవరులు విజయకుమార్‌రెడ్డి - సుచిత్ర

నెల్లూరులో మహిళలకు ప్రత్యేకమైన

షో రూం



అన్ని స్కూళ్ళు, కాన్వెంట్ల యూనిఫారం వస్త్రములకు (కాటన్, టెరికాటన్‌లలో) మిల్లుధరలకే లభించును.

Swarna Finance and Investment

(A UNIT OF SURAJMAL DIAMONDS (P) LTD.)
BLUMOON COMPLEX, No. 66 M. G. ROAD,
BANGALORE - 560 001.

Fabulous offer on Fixed Deposits

1%

MORE INTEREST FOR DEPOSITS AT
NELLORE BRANCH
upto 11th July 1982

Usual rates of interest	upto 11th July
1 Yr. deposits 17% p.a.	1 Yr. deposits 18% p.a.
2 Yr. deposits 18% p.a.	2 Yr. deposits 19% p.a.
3 Yr. deposits 19% p.a.	3 Yr. deposits 20% p.a.

INTEREST PAID MONTHLY

For full details please contact our Branch at :
16/1082, Trunk Road.
1st Floor of Corporation Bank
NELLORE - 524 001.

Other branches at: Madras, Madurai, Hyderabad, Vijayawada, Kakinada, Kurnool, Trivendrum, Pondicherry, Calcutta, Coimbatore, New Delhi, Cochin.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thippanaiduvari Street, Nellore-1, (A P)